సారాహతిఁ బరవశనై। మీరీరతిప్రీతినల సుమేధునిఁ జేరెన్.

గీ॥ నిలుపు నిలుపు రమణ నీవు పోవగ నేల। పుష్పఫలవితానపూర్ణమైన
యీవనంబుఁ జూడుము విచ్చేటు వసియించి। కామకేళి నన్ను గారవింపు.

గీ॥ అనివచించుచుండ నయ్యింతి వలుకుట। హాస్యమనుచుఁ దలచి యాద్విజుండు
వడుచుదనము నుద్దులుడిగి మానంబున। రమ్మటంచు సత్వరముగ నరిగె.

ఉ॥ వల్లభ నిల్వుమంచు జెలువంబుగ నడ్డము వచ్చు దోర్లతన్
స్మెల్ల నెమాటలాడుదఖి మించెదిరంబుగ నాదు వాక్యము
ల్లల్లలుగావటంచు బిగి కౌగట జేర్చును మోవియానునా
పల్లవపాణి పంచశర భల్లహతిన్నిలుపోవ కెంతయున్.

క॥ ఈ తెఱగున నాకామిని। చేతోజాతప్రయుక్త చేష్టలు వెలయుం
భూతముశోకిన రీతిని। గోతనిశినమెత్తినట్లు కొంతనటించెం.

వ॥ ఇట్లు కామోన్మాదంబున బ్రవర్తించు నయ్యింతిం గనుంగొని
సుమేధుండు విజృంభితంబయిన రహస్యకార్యము ప్రకాశింబకనోయనుతలం
పున భయము వహించి యిట్లని తలచె.

మ॥ తగు నే యిట్లు కుచేష్టలం బఱఁగ నిత్యబ్రహ్మచర్యుండనై
తగ సారస్వతవిప్రనందనుఁడనై తర్కాగమ [illegible] యుచా
రగ మేధానిధినై జితేంద్రియుఁడనై రంజిల్లు నీ నిట్టుదు
ర్భగకాంతాకృతి సంచరింపవగ రే బంధుద్విజగ్రామణుల్

చ॥ పురుషుఁడ వెంచి [illegible] డసన భోగివిగ్రావు విగర్హితలోక్తులం
నరసములాడగా జనదు చయ్యన లో వృధ మున్న నింతి భూ
సురసుతుఁ జూచి పల్కె బహురభుండను గాను వధూటిగా విన
న్నరయుము నేను సోమవ నమ్మనుజా పెనిజాంగకంబునన్. ఇట్లు చూపిన

మ॥ తనుఁ జ్యోమాపపలితవ్యథా విలసద్ధమ్మిల్లతుంగస్తని
హరిణీలోచన జంద్రబింబవదనం హస్తన్యస్తఘుధ్యాంచిత
హారనిలాంక విద్రుమాధరగరీ యశోభినత్యంతసుం
దరి నా సోమవతిన్ననుం గొనిరయో సద్ధాత్రీసురుండంతటన్.

క॥ కనియు త్యాశ్చర్యస్థితిఁబును। ఘనవత్రంభీతియును దోప గంపితగాత్రుం
డును నతిచంచలచిత్తుం। డును నై యుతదూరతుంగడె దుర్ముఖుఁడగుచుం.

వ॥ ఇవ్విధంబున నేమియుం దోచక వెలఁగుఁబడిఁయున్న యాద్విజకు
మారునింగాంచి నిజానురాగంబు సాగా మోహోన్మాదంబు దోప నవ్వారాంగ

వెండియునిట్లనియె,

సీ॥ మదనసుందరినీవు మౌనము ద్వహించి చిత్తంబువెలయభాషింపవేమి
దైవకృతంబిదితప్పింపవచ్చునే యనుభవింపకతీరదక్షునకైన
వంచకుడైనభూవరునిజేరగనేల దంపతివేషముల్దాల్పనేల
మనమువల్దనకసమ్మతమందిరానేల యమ్మానినినమత్తుమరుగనేల
యీపతివ్రతయిదిసిద్ధమగునటంచు
జిత్తమునయెంచి యిల్లువూజింపనేల
నంతమాత్రముయిటులౌట యద్భుతంబు
లింతయుబురాకృతంబని యెఱుగవలయు.

క॥ భువిలోనధూర్తమానవు। లెవరైననుగానిపరుల యెడలననతికై
తవమొనరించినమాత్రన। నవ్విధముగధాత్రి నన్యులగుదురువారల్,

క॥ మనమందిరమునకిప్పుడు। మనమరిగినబురుషభావ మగపడకున్న
న్ననవారియనుమతంబున। మనమిద్దరమునువివాహ మోదమునెమ్మిన్,

గీ॥ చింతసేయవలదుశివునిపాదములాన। నీమ్మదముగనుండు నెమ్మనమున
గాగలట్టిపనులుగాకమానవటంచు। బలికియ్యంతవలపునిలుపలేక,

వ॥ వెండియునమ్మహీసురకుమారునితో నమ్మానినినియిట్లనియె.

చ॥ జన్మరహితంబుపుష్పఫల సంయుతమంజు నికుంజపుంజరం
జనముమయూరకీరపిక షట్పదముఖ్యసమ స్తపక్షిని
స్వనితముగామినీపురుష సంగమయోగ్యనివాసమైనదీ
వనమిటుచూడుమిందురతి వల్లభకేళిచరిత్రమొప్పగన్, అనిపలికి.

ఉ॥ అంగజుడేయుపుష్ప విశిఖాహతికోర్వగలేకనాత్మను
ప్పొంగుచులజ్జబోవిడిచి మోహభరంబును జెందియప్పుడ
య్యంగనప్రాణనాథుమధు రాధరముప్పనిపంటనొక్కియా
లింగనమాచరించె దరళీకృతచిత్తము తత్తరింపగన్,

వ॥ ఇవ్విధమున నతిశయ ప్రేమాతిరేకంబునం బయింబడియున్న
యమ్మానిని నాభూసురసుతుండు సాంత్వవచనముల నెట్టకేలకుననునయిం
చి క్రమ్మఱనవ్వి పమిధునంబు నిజగృహములకుంబోవుచు సహవాసిమంతినీ
పరిభావంబు మహైశ్వర్యకరంబని మనంబునంబొగడుచుజనిరంత,

క॥ గృహమునకేతెంచినతన। దుహితనువీక్షించికనుకదోపగురుండు
న్నహితశరూపంబేమని। యహితోక్తులనడుగజెప్పి రాత్యంతంబుల్,

క. వినినంతమాత్రలోన, జనకులు సక్రోధులగుచు సరభసముగనా
జనపతికడ కరుదెంచిరి, తనయాన్వితులగుచు మదినిదత్తరపడుచున్.

వ. అంతనాభూవరుం జూచి సారస్వతుండిట్లనియె.

శా. శుద్ధశ్రోత్రియమత్కుమారుగతదోషగ్నామినీ వేషస
న్నద్ధుం జేసినకారణంబున దగన్నారీస్వరూపంబు దా
సిద్ధంబయ్యెగదే కుపుత్రకుడనే జీవింపనెట్లోర్తునీ
యుద్ధారంబిటులయ్యె నీవు కపటోద్యోగంబు పుర్వీశ్వరా.

క. మౌంజీదండకమండలు, రంజితపటుచర్యలుడిగి రమణీమణియై
మంజులభూషణలహరి, దాల్చి జనసిందూరకాదు లస్ఫురమరధరించెన్.

క. సుతహీనులైనవారల, పితరులు పరికింపలుప్తపిండోదకులై
సతతము నిరాశులగుదురు, క్షితివర మద్గతికి నేమి చెప్పదొ చెపుమా.

గీ. స్నానసంధ్యాదివిధులును జపతపములు, వేదపారాయణంబులు నీటగలిపి
నాతిచందంబు దాల్చిన నాదుసుతున, కెట్లుగతిగల్గు రాజ నీ వెఱుఁగబలుకు.

వ. అని బహుప్రకారరీతుల నిష్ఠుర భాషణంబులాడుచున్న సార
స్వతుని వాక్యంబులాకర్ణించి యాభూపాలుండతివిస్మయ మానసుండయి
తనమనంబున నిట్లని వితర్కించె.

మ. పరిహాసార్థముగాగ నీద్విజసుతున్ భామాకృతిం బంపినం
బురుషత్వంబు బరిత్యజించి నతియై పొల్పొంద విచ్చేసె క్ర
మ్మఱనా గిరిజామహేశ్వరుల సామర్థ్యంబు దద్భక్తి భా
సురమాహాత్మ్యములెంచిచూడ భువిలో జోద్యంబులై కన్పడున్.

క॥ సీమంతినిప్రభావము, లేమని వర్ణింపబుధుడెంతయు దల్పన్
సీమంతినియై నిలిచెను, నామగువ తపంబులెన్న నజునకు వశమే.

సీ॥ అనివితర్కింపుచు నావిదర్భాధీశు డాప్తమంత్రులు దాను నాక్షణమున
తాపసోత్తము భరద్వాజుని రప్పించి యమ్మహామునినాథు ననుమతమున
నావిప్రులిరువురు నాత్మజయుతముగా దనవెంట రానతిత్వరితగతుల
నంబికాదేవిగృహంబునకేతెంచి మూడురాత్రి గౌరీసమర్చనంబు
చేయసమకట్టి యమ్మహీనాయకుండు, విగతభోజనపాననివేశుడగుచు
ధీరమతి నమ్మునీంద్రోపదేశమునను, విహితనిష్ఠాసమాధిగావింపుచుండె॥

దండకము॥ శ్రీమహామ్మహాదేవురాణీ నతేంద్రాణి రుద్రాణి శర్వా
ణి కల్యాణి దాక్షాయణీ శూలపాణీ పృథుశ్రోణి ధూమ్రాక్షసంహారిణీ

పారిజాత ప్రసూనారాంచిత స్నిగ్ధవేణీ లసత్కీరవాణీ భవానీ శివా శాంకరి
రాజరాజేశ్వరీ గౌరీ శాకంబరీ కాళికంకాళి రాజీవనేత్రీ సుధారిత్రీ కల్యా
ణగాత్రీ మహాదైత్యజైత్రీ నగాధీశపుత్రీ జగన్మాత లోకైక విఖ్యాత గంధ
ర్వ విద్యాధ రాదిత్య కోటీరకోటీ స్ఫురద్దివ్య మాణిక్య దీప ప్రభా తుల్లస
త్పాదకంకాళ కేయూర హారాంగదాది జ్వలద్భూషణా వారిత కౌమారి
మాహేశ్వరీ నారసింహీ రమా వైష్ణవి శాంభవీ భారతీ భైరవీ దుర్గ కా
త్యాయని పార్వతీ నీదు సామర్థ్య మెన్నంగ బ్రహ్మాదులున్ శేష భాషాదులున్
జాల రేనెంతవాఁడున్ బ్రశంసింపనే తజ్జగజ్జాల నిర్మాణ సంరక్షణారంభ
సంరంభ కేళీ వినోదంబులున్ గల్గినట్టింతు వెల్లప్పుడో యాదిశక్తి పరంజ్యో
తి నారాయణీ భద్రకాళీ శుకశ్యామలా భ్రామరీ చండికా త్రిస్వవిశ్వేశ్వరీ
శాశ్వతైశ్వర్య సంధాయినీ యంచు నిన్నెంతయున్ సన్నుతుల్ చేయు లో
కాళికిన్ సంత తాఖండ దీర్ఘాయు రారోగ్య సౌభాగ్య సంసిద్ధి గావింతు
వపారింతమున్ రక్తబీజాది దైతేయులన్ ద్రుంచి బృందారక శ్రేణి రక్షింతు
నీవెప్పుడున్ నారదాగస్త్య శాండిల్య మాండవ్య మైత్రేయ జాబాలి కణ్వా
దిమౌనీంద్రు లత్యంత నిష్ఠాగరిష్ఠాత్ములై హృత్సరోజంబులన్ ధ్యానము
ల్సేయుచున్ బూజగావింతు రంత ర్ముఖత్వంబునం జంద్రఖండా వతంసా
భవద్దివ్యరూపంబు బ్రహ్మాండభాండంబులన్నిండి వెల్గొందు నేళల్ల ప్రపంచం
బు సర్వంబు నీపై ప్రవర్తింతువీ సూర్య చంద్రాదులున్ భూజలా కాశ
వాతాగ్ని జీవాత్మలన్నీ వనీకంబె వేరైన దింతైన యున్ లేదు యున్మత్క
టాక్షావలుల్ లైనట్టి వారల్లనున్ ధన్యులై మాన్యులై పుణ్యులై గణ్యులై
యుండురీ ధాత్రిలో నేనుమూఢుండ గర్వాధిరూఢుండ దుశ్చిత్తుడన్ మ
త్తుఁడన్ జ్ఞానహీనుండ దీనుండ నేఁజేయు నేరంబులుం గాంచి రక్షింప
భారమో తల్లి సద్భక్త మందార వల్లీ నమస్తే శరచ్చంద్ర బింబాననాయై
నమస్తే శశాంకారుణ ప్రజ్వలత్కుండలాఢ్యై నమస్తే పరిత్రాత భరామండ
లాయై నమస్తే విరుద్ధాంతభాను ప్రభాయై నమస్తే పరిధ్వస్త తాపత్రయా
యై నమః కామదాయై నమో ముక్తిదాయై నమశ్చండికాయై నమస్తేంబికా
యై నమస్తే నమస్తే నమః॥

కవిరాజవిరాజితము. జయజయ పార్వతి శంభుకుటుంబిని చారునితంబి కంబు
గళే, జయజయ విద్రుమ బింబఫలాధరి చక్రసహోదరిపీనకుచే
జయజయ శాంకరి సాధువశంకరి శత్రుభయంకరి మౌనినుతే

జయజయశుంభనిశుంభనిషూదని సత్యవినోదిని శాంతిరతే,

గీ॥ అనుచు వినుతులు చేయుచు నన్నరేంద్రు
డుపవసించెను దద్వ్రతయుతముగాఁగ
మూఁడహోరాత్రములు మౌనముద్రఁ దాల్చి
భక్తి వెలయంగ నంజలీబద్ధుఁడగుచు,

వ॥ ఇట్లున్న సమయంబున.

సీ॥ రాకేందుబింబవిభ్రాజితాస్యముతోడ ధవళాంబుజాత నేత్రములతోడ
కటిభాగశోభితకనకాంబరముతోడ డమరుత్రిశూలఖడ్గములతోడ
గళవిరాజన్మణిగ్రైవేయములతోడ చంద్రావతంసమస్తకముతోడ
సౌదామినీపుంజసన్నిభప్రభతోడ మహితలావణ్యవిగ్రహముతోడ
హారమంజీరకటకకేయూరముఖ్య। భూరిభూషణరాజి విన్యాసతుల లోలయ
నిర్భరకృపాప్తితోడ విదర్భపతికి। నంబికాదేవియపుడు ప్రత్యక్షమయ్యె,

గీ॥ ఇట్లు సాక్షాత్కరించిన యిందుమౌళి
గేహినికి వందనము చేసి కేలుదోయి
ఫాలభాగంబున ఘటించి ప్రముదితాత్ముఁ
డగుచు నూరకయుండె నవ్వవనివిభుఁడు.

వ॥ ఇట్లు వినయవినమితశిరస్కుఁడై యున్న యారాజున కంబికాదేవి యిట్లనియె.

క॥ ఏమిటికై ప్రార్థించితి। వేమి భవత్కామితంబు లెఱిఁగింపుము నీ
కామోదంబున నొసఁగెద। నామాట నిజంబుగాఁగ నమ్ముము ధీశ.

చ॥ అనిన ధరాధినాథుఁ డను నంబికతో జగదేకరక్షణీ
వినుము విదర్భేంద్రనందనులు వేడుక గ్రత్తిమ దంపతిత్వముం
బనుపడ నైషధేంద్రుసతి పాలికిఁబోయిన నాపధూటిని
స్తనమలరం భజించుకతనం బలనామణి యయ్యెనొక్కఁడున్.

క॥ దేవీ సారస్వతునకు। నీవిప్పు డొసంగు పుత్రుఁడై యెలనాగం
భావింపఁ మరలఁ బురుషునిఁ। గావింపుమటన్న రాజుఁ గనుఁగొని పలికెం.

క॥ ఈవరము దక్కమతియొక। డేవర మైనం దలంప నిత్తు నిజముగా
భూవర వేఁడుము టంచన। నావసుధేశుండు పలికె నయ్యంబికతో.

ఉ॥ నీకిది యేమి భావము గణింపఁగ నో జగదంబ తొల్లియు
ఖ్యాతిఁ గొనిన సౌహార్దరింబురుష స్తోత్రము గాఁగ సన్నుగ్రహింప వే

లోకులు నన్ను బుద్ధిచపలుం డని నిందయొనర్పకుండగా
నీ మాలాక్షికిన్నరల నిచ్చెదవుం త్వ మొసంగు సాంకరీ.

క॥ కపటాత్మకుఁ డితఁ డనిన। న్నపవాదము జెందకుండ నరయుచు మఱి నీ
కృపకుం బాత్రుని జేయుము। కపిలాద్రిముని స్తుతాంఘ్రికమల భవానీ.

సీ॥ అనుచు బ్రార్థించిన నా నృపాలుని జూచి యంబికాదేవి యిట్లని యెమరల
వినవయ్య నరనాథ వినిపింతు నొకవార్త సోమవారవ్రతస్ఫూర్తి జేసి
యా పతివ్రత తనయాత్మలో భావించి భజనం బొనర్చె దంపతులటంచు
ముదితసంకల్పము మోఘంబు కావున నది మాన్పనలవి గాదజునకైన
నట్లగుట జేసి వీరల కతిముదమున। నెమ్మిగావింపు డిపుడు పాణిగ్రహంబు
భాస్వరఖ్యాతిమైన సారస్వతునకు। నుద్భవించు గులోద్ధారు డొక సుతుండు,

క॥ అనియానతిచ్చి త్రిభువన। జనని తిరోధాన మొందె సారస్వతుడుం
దన మనమున వెఱగందుచు। జనితానందుండు నిర్విచారుఁ డయ్యెన్.

క॥ గాఢభక్తి నంబికాదేవి మెప్పించి। వాంఛితంబు దీర వరము పడసి
భవానురోత్తములను పూర్ణకాముల జేసి। చనియె నృపతి సదనమునకు,

క॥ పరివారవిరహితుండై। హరుపత్ని వరంబునకు కృతార్థుండగుచు
న్నరపతిచే సర్చితుడై। యరిగె బరద్వాజమౌని యాశ్రమమునకున్.

మ॥ జనముల్మెలనగా జగజ్జననికిం సద్భక్తితో మ్రొక్కి పా
వనశీలుండగు తాపసేంద్రుని భరద్వాజుం బ్రశంసింపుచుం
మునిసంతానుని నా విదర్భనృపతిం మన్నించి దీవించుచుం
జనిరా భళానురు లాత్మగేహములకుం సంతుష్టచేతస్కులై,

గీ॥ ఆ సుమేధునకును నా సోమవతి నిచ్చి। పెండ్లి జేసి గురుడు ప్రీతియలర
నా వధూవరములు నత్యంత సౌఖ్యంబు। లనుభవింపుచుండి రనుదినంబు॥

వ॥ తదనంతరంబున॥

క॥ సారస్వతునకు వంశో, ద్ధారకుడును సత్కళా నిధానుండగుచున్
గౌరీ ప్రభావమహిమను, భపారిగుణోద్ధారుఁ డొక సుపుత్రుఁడు పుట్టెన్॥

క॥ ఈ సోమవారసువ్రత, భాసురకథ విన్న పుణ్యపరులకు విజయ
శ్రీసౌభాగ్యశుభంబులు, శ్రీసాంబశివుం డొసంగుఁ జిరతరకరుణన్॥

వ॥ అని యివ్విధంబున సీమంతినీ ప్రభావంబును శంభుమాహాత్మ్యం
బును దెలియం బలికిన విని యమ్మహామునులు పరమప్రహృష్టహృదయులై
సూతుం బ్రశంసించి మఱియును శివభక్తలక్షణంబు లెఱింగింపు మని

యడుగుటయును.

ఆశ్వాసాంతము.

క॥ శరణాగతసంరక్షణ। శరణీకృతరజతశైలశంకరకరుణా.
వరుణాలయతుహినాంబా। పురమందిరపార్థివేశ భువనాధీశ.

పంచచామరము॥ ధరాధరేంద్రకన్యకా నితాంతహర్షవర్ధనా
చరాచరాత్మకప్రపంచ జాలరక్షణక్షమా
సురాసురప్రసేవ్యమాన. శోభితాంఘ్రిపంకజా
పరాత్పరాత్మవామదేవ భానుకోటిభాస్కరా.

మాలిని॥ కుజనఫణిమయూరా కుంభిదయిత్యప్రహారా
భుజగనికరహారా పోషితాజాంచవారా
వృజినఘనసమీరా విశ్వరక్షావిచారా
రజితగిరివిహారా రాజయోగప్రచారా.

గద్య ✻ ఇది శ్రీరామభద్ర కరుణాకటాక్ష వీక్షణసమ్మాలబ్ధ గీర్వాణాంధ్రభాషాకవిత్వ కళాధురంధర సూరిజనవిధేయ బడగలనాటికన్నడవంశపయఃపారావార రాకాసుధాకర అశ్వలాయనసూత్ర భారద్వాజసగోత్ర శ్రీధరమల్లె అయ్యనార్యతనయ సూరిజనవిధేయ వేంకటరామనామధేయప్రణీతంబయిన బ్రహ్మోత్తరఖండంబను మహాపురాణంబునందు శీమంతినీవివాహంబును చంద్రాంగదుండు యమునా జలాంతరాళంబున నాగలోకమునకుం బోటయు నందుదక్షకువలన బహుమానప్రాప్తుండై క్రమ్మఱ నిషధపురమునకువచ్చుటయు శీమంతినీ ప్రభావకథనమును ననుకథలుంగల తృతీయాశ్వాసము, సంపూర్ణము.

శ్రీహయగ్రీవాయనమః.

బ్రహ్మోత్తరఖండము - చతుర్థాశ్వాసము.

శ్రీకలితాంబాపురసదన। నాకధునినిషంగధరణ నానావిద్యా
ప్రాకరశూలపరశ్వధ। నాకాధిపపూజ్యచరణ నాగాభరణా.

వ॥ దేవా యవధరింపుము శేషపురాణకథాకథనదక్షుండయిన సూతుండు మునిసత్తముల నవలోకించి యిట్లనియె.

చ॥ వినుడుమునీంద్రులార పృథివీస్థలి నెన్నగ శ్రీమహేశపూ
జనములొనర్చుమానవుల సచ్చరితంబులుభుక్తిముక్తిసా
ధనములుజన్మదయిన్యభయతాపహాదంబులుసర్వలోకరం
జనములునైతుశేష కలుదంబులదంచును విన్నవారికిన్.

క॥ ఘటనాఘటనసమర్థులు। నిటలాక్షునిభక్తులతివినిర్మలహృదయుల్
ఘటికాసిద్ధులువారల। పటుతరమహిమంబు లెన్న బ్రహ్మకువశమే.

క॥ వరధేనువులకుదృణమును। జేఱపలకుదకఖుడినల్లశివభక్తులకా
దరణమొనర్చినజనులకు। సరయుగనదికోటిముడుగు లైఫలమొసగున్.

వ॥ అట్లుగావున శివభక్తులసామర్థ్యంబులు దెలియుటకుంగా నొక్కయితిహాసముగలదు దానిం జెప్పెద సావధానమతులరై వినుండని సూతుండిట్లనియె.

సుందరుండను బ్రాహ్మణుని చరిత్ర.

చ॥ సురుచిరహేమరత్నగృహశోభితమైనయవంతికాపురాం
తరమునవొక్కవిప్రుడు సదావిషయాభిరతుండుసత్యశౌ
చరహితుడంగనారతుడు చంచలచిత్తుడుదుర్మదుండుసుం
దరుడనుపేరుగల్గి సతతంబును గావురముండునచ్చటన్.

ఉ॥ అంగదహారకుండలముఖాభరణంబులుదాల్చిగంధసా
రంగమదద్రవలిప్తరుచిరాంగముశోభిలనాపురంబునం
బింగళనాబరంగిఁడు బెర్మిఁహించినదానినొక్కవే
శ్యాంగనగూడియుండు నతడంగజతంత్రములన్మెలంగుచున్.

ఋషభయోగిమందరుండను బ్రాహ్మణుగృహంబునకువచ్చుట.

గీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠాన హీనుడగుచు
జాతిమాత్రోపవీతిసై సంచరింప
నతనిగృహమునకొక్కనాఁ డరుగుదెంచె
విషమనేత్రకృపాభోగి ఋషభయోగి. అంత.

సీ॥ సిద్ధసేవ్యుడుసదాశివమూర్తియైనట్టికృతపుణ్యుఋషభయోగీంద్రుగాంచి
వేశ్యాసమేతుడై విప్రవంశజుడంత దగనెదురేగిపాదములకెఱగి (చి
యర్ఘ్యపాద్యాదులనర్చించిముద మొప్ప విమలహిరణ్యపీఠముననుని
మృష్టాన్నపానసంతుష్టునిగావించి తాంబూలమిచ్చుచుదల్పమందు
బవళింపజేసియు తానుతత్పాదపల్ల

యుగళములొత్తుచు నారాత్రిపగలు భక్తి
సేవగావింప సంతుష్టచిత్తుడగుచు,
జెలగెన వ్వేశ్యనా యోగిశేఖరుండు.

క॥ ఈవిధమున నాఋషభుం, డావిటదంపతుల చేత సర్చితుడగుచున్
దైరగతినుండి క్రమ్మఱ, నా వేళ వనరిగెనం మహానుభావుడంతన్॥

క॥ ఈ తీరున నుండునా ద్విజు మూలంబెఱిగింతు వినుడు పూర్వంబున దు
శ్శీలుండై నిజదాసీ, లోలతగల యాయజామిళుం డితడరయన్॥

వ॥ అని చెప్పి వెండియు సూతుండిట్లనియె నివ్విధంబున నా విప్రుండును దదీయ వేశ్యయు గొంత కాలంబు వర్తించి తదనంతరంబున విగత ప్రాయులై కాలవశతం బొందిరంత నవ్విప్రుడును నిజకృతకర్మానుభవంబునకై పునర్జనన మందుట కొఱకు దశార్ణ దేశాధీశ్వరుండగు వజ్రబాహుండను రాజునకగ్రమహిషియైన సుమతి యను దాని గర్భంబు నాశ్రయించి యున్నంత,

క॥ దుర్భరభారాన్వితయై, గర్భిణియై యున్న సుమతి గని సైపక నా
విభూనితకై తవంబున, నిర్భరగరళంబు నిడిరి నెలతకు సవతుల్.

గీ॥ ఘోరతరమయిన తద్విషం బారగించి,
సుమతి మృతిదప్పి దైవయోగమున జేసి
యంతసంతాప దుస్సహంబౌనవస్థ
జెందియుండెను దేహేంద్రియ మందగమున.

శా॥ ఆలోనొక్కదినంబునందు దనరాజ్ఞీకిం బుట్టె
ద్వేలాక్రందన ఘోషణాన్వితుడు దుస్తేజుండునై దుస్సహా
ప్లోష ప్రస్ఫుట ప్రణాళిన తివిచ్ఛిన్నాంగుడై యుండెనా
బాలుండట్లవయుండు తజ్జననియున్ బాధాపరీతాత్మయై.

క. ఆ రాజు నిజకళత్రకు, మారులకు విషాపహరణ మంత్రౌషధస
త్కారంబులాచరించిన, నారోగ్యత లేక యుండిరతి దుఃఖితులై.

గీ॥ ఇట్లహోరాత్రములు రోధనే చ్చపదగిలి
యున్న జూచియు సహ్యాత యోర్వకుండ
బంధుమిత్రపురోహిత ప్రముఖజనుల
గాంచి నరపతి పలికె నిష్కారుణుడగుచు.

క. ఈ రమణీసుతులతివి, స్త్రారోహాజాత రోగ తాపవ్యథితు

ల్ఘోరలకలతముచే నిద్రా, హారంబులు దూరమయ్యె ననవరతంబున్.

క. నరకాలయములైయిచ్చటి, కరుదెంచినవారువీరి నతిదూరముగా
బరపెద దేశము వెడల, జిరతరలోగా స్థలను విశీర్ణాకృతులన్.

వజ్రబాహుండు తనజ్యేష్ఠభార్యయైన సుమతిని
పుత్రసహితంబుగా నరణ్యంబున కనుచుట.

వ॥ అనినిశ్చయించియాభూనాథుండు కనిష్ఠపత్నీవ్యాసక్తుండు గావు ననిజసారథింబిలిచి నీవిక్కామినీడింబకుల నరథంబు పైనిడుకొని మనదేశంబునడలు నంతకుంగొనిపోయి విజనప్రదేశంబున వారలం డించిరమ్మని పంచినవాడును వల్లెయనిరాజ శాసనప్రకారంబున బహుయోజనవిస్తారంబయి నదూరంబుగొనిపోయి యచ్చట.

శా॥ క్రూరవ్యాఘ్రభయానకంబు బహురక్షోగుహ్యకాబీలమున్
హీరుచ్ఛన్నమునైన కాఅడవి దుర్వృత్తి న్విసర్జించిని
ష్కారుణ్యుండగు నూతుఁడేగిన మహారాత్కంపంబు దీపింపగా
నారాజాంగనయంతటన్ జనియెఁ గండారణ్యమార్గంబునన్.

క. ఘోరవ్యాఘ్రమృగాదస, వారణగవయాచ్ఛభల్ల వానరఝిల్లి
దారుణమగు కాననమున దారకు నెత్తుకొనిచనియెఁ దరళేక్షణయున్.

వ॥ ఇట్లు వాతాతప దుర్గమంబును విష్యంబును వేత్ర కీచకవేణుకంటక సాదపలతాకీర్ణంబును నైన యమ్మహారణ్యమార్గంబునం బడి యారాజభామిని ఝిల్లీరవంబులకు నులుకుచు కంకకాక గృధ్రోలూక ఘూత్కారంబులకు భయంబునొందుచు వనమదేభంబులం గాంచి పలాయనంబునొందుచు వరాహ మహిష జంబుక మార్జాలాది క్రూరమృగసంచారంబులకు వెఱచుచుం జనుచున్న సమయంబున గమనాస్త్రయు క్షుత్పిపాసాతురయు శీతవాతాతపక్లాంతయు క్షురాత్మ కంటక ప్రచ్ఛిన్న పాదయు ముక్తకేశియు భయభ్రాంతచిత్తయునై ప్రాగ్జన్మదురిత కర్మంబులనిందించుకొనుచు నిట్టూర్పులెగయ ధరణీతలంబునంబడుచు లేచుచు మందమంద గమనంబుల నరుగుచున్నంత.

మ॥ ఒకచో వ్యాఘ్రమహారవంబు లొకచో నుద్దండభల్లూకగం
డకసారంగవృకస్వనంబు లొకచోటన్ భూతభేతాళగు
హ్యకశబ్దంబులు నొక్కతావున మహాదృద్భ్రమ్మరక్షఃపిశా
చకహూంకారములాలకింపుచు నిరుంజవాత్రిముల్దూరుచున్.

క॥ దుర్గమకాంతారమహీ। మార్గంబులు దప్పిమరల మరలం జనుచు
న్నిర్గళితసకలసుఖయై। దుర్గంబుల తిక్రమించి తొయ్యలియంతన్.

శా॥ ఆ రాజాంగన బాలు నెత్తుకొని ఘోరారణ్యదేశంబులం
ధీరప్రజ్ఞ నతిక్రమించి హయ దంతిస్యందనాకీర్ణ ముక్
దూరీభూతభయంబు సర్వజన సందోహాన్వితంబై నకా
శ్రీరామేశ్వరసత్పథంబొకటి గాంచెం దయివయోగంబునన్.

సుమతి దయివవశంబున బద్మాకరుండను వైశ్యనిపట్టణంబు జేరి
యతనిచే మన్ననల బొందుట.

క॥ నరనాథకుటుంబినియా। తెరువున జని కొంతవడికి దృఢమతి వానా
వరనారీశోభితమై। మురువగు నొక వైశ్యపురము ముందట గాంచెన్,

క॥ హాటకరత్నధనంబుల। గోటికి బడగెత్తినట్టి కోమటులొప్పం
బాటతలంబున వెలసిన। పేట ప్రవేశింపునపుడు ప్రియముదలిర్పన్,

సీ॥ ఆ వైశ్యపురమున కధినాథుడై యుండు పద్మాకరుండను భద్రయశుడు
గురుకృషివాణిజ్యగోరక్షణరతుండు ధనవంతుడత్యంతధార్మికుండు
అతనిమందిరదాసియు గాదెంచి యారాజ్ఞి వీక్షించి యడిగెనీ వెవ్వరనుచు
నడిగినయింతితో నారాజమహిషియు దనదువృత్తాంతమంతయు వచించె
నంతనా వార్తయా లేమ యరసివచ్చి
సంభ్రమము దోప గానిజస్వామితోడ
విన్నవించిన నతడు సవిస్మయముగ
నావధూమణి రప్పించి యాదరించి,

క॥ తనవృత్తాంతం బడిగిన। వినియా సతి దనకు సవతి విషమొసగుటయుం
దనబాలకుని యవస్థయు। దనదుపరిత్యాగమును యథాస్థితి జెప్పెన్,

గీ॥ అంతనా రాజ్ఞి వచనంబు లాలకించి। యా వణిక్పతి దనమదిన హహా యెంత
కష్టమొందెనటంచును గాఢచింత। నొంది తలయూచి కారుణ్యయుక్తుడగుచు,

ఉ॥ అమ్మదిరేక్షణన్నిజ గృహాంతికసీమ రహస్యమైన గే
హమ్మున నుంచి దివ్యశయ వాసన భోజన పాన వస్త్రమా
ల్యమ్ముల నౌషధక్రియల నాదరణంబొనరించి మాతృసా
మ్యమ్ముగ బూజసేసె బుధమాన్యుడు వైశ్యవిభుండు నెమ్మితోన్.

ఉ॥ ఆనిలయంబునందు వసుధాధిపగేహిని యాత్మసూనుడుం
దానువసించియుండ నిరతంబును వైద్యుల బిల్వబంచిన

స్నానమొనర్చి వైశ్యపతి నవ్యవిషాపహారౌషధంబులె
న్నని యొనంగె వారలకు నిష్కపటంబుగ ధర్మకాంక్షినై,
క॥ ఎన్ని చికిత్సలొనర్చిన, నున్నతముగఁ బూదిలోని హోమంబగుచు
న్నన్నాళ్ల కురుజమానక, క్రన్నన నాశిశువు సనియె గతజీవుండై.

—✻ మృతుండైన కొమారుని గూర్చి సుమతి విలపించుట. ✻—

వ॥ ఇట్లు విగతప్రాణుండయి పడియున్న నిజకుమారుం గాంచి యారాజపత్ని హాహాకారంబులు సేయుచు నత్యంతవిషాదంబునం బరివేదనంబొనరింపుచున్న సమయంబున నయ్యాక్రందనధ్వనివిని పురంబునంగల వైశ్యస్త్రీజనంబు లచ్చటికిం జనుదెంచి బహువిధంబులగు సాంత్వనాలాపంబుల నూరడింపుచుండ నయ్యింతియు దద్దయు ఖేదంబున నాబాలకు నుద్దేశించి

క॥ హా రాజసన్నిభానన, హా రాజకుమారధీర హా సుకుమారా
హారవిసన్నిభతేజా, హా రమణీయాంగ యనుచు నాక్రందించెన్,
ఉ॥ పాపములెన్ని జేసితినొ బాలక పూర్వభవంబునందున
న్నాపద జెందెనిప్పుడహహా విషవేదనచేత నితాంతమైన సం
తాపముఁ జెందె గాని మరణంబు లభింపక యుండ వ్రాసెనే
కాపురుషుండు బ్రహ్మ యెటుగానిక దాఁటెద దుఃఖవారిధిన్.
సీ॥ తనసపత్నులకేరికిని లేక నావంటి పాపిష్ఠికే లగర్భంబు గలిగెఁ
గలిగితే నేమా యోఁగాపత్యమున గాంచి నిరీతిని విషాన్నమిడ గదగునె
ఇడిన మాత్రన ప్రాణ మెడలకుండగ నేల బహుతాపవేదనాభార మొదవె
నాదవెనో నిజభర్తయు దయాశూన్యమనముల నడవులపాలుగా విడువ దగునె
పికిచె భోభైక్ష్యవృత్తి జీవింపకుండ
దయివమీదండమున దయదప్పదగునె
యున్నిటికి మత్పురాకృతంబింతచేసె,
గాక వేఱొండుగలదెయో రాకుమారా.
క॥ పతిసంత్యక్తననాథను, గతబాంధవకృపణవిపుల కలుషాత్మకిన
న్నదిదుఃఖాంబుధి ద్రోయుచు, సుత యెక్కడబోతివనుచు శోకించు నెడన్॥

—✻ ఋషభయోగి సుమతికి తత్త్వోపదేశంబు చేయుట. ✻—

గీ॥ అవధూటి విషాదంబు నపనయింప,
శత్రు లెవ్వరు లేకున్న సమయమునను
వచ్చెదచ్చోటికదుర్వ్యాధిపీడ్యుడగుచు

పూర్వసణీతశివయోగిపుంగవుండు,

ఉ॥ అక్షసరంబుపాదుకలు సంచితభూతివిలేపనంబురు
ద్రాక్షలుయోగదండముని రాజితలింగమునొప్పుచుండఁబ్ర
త్యక్షశివావతారుడన దయుచుగత్తింజనుదెంచెయోగిహ
ర్యక్షుడుమహాత్ముడు నారుషభుండులీలతోఁ.

ఉ॥ వచ్చినయోగివర్యునకు వైశ్యవిభుండెదురేగుదెంచితో
డ్తెచ్చిమహార్ఘ్యపాద్యములతిప్రియభక్తినొసంగెనంతనా
సచ్చరితుండురాజనని సన్నిధికింగరుణార్ద్రచిత్తుడై
వచ్చిసుధాసమంబులగు వాక్యములనిట్లనిపల్కె నెమ్మితోఁ.

సీ॥ భూపాలసతినీవుభూరిశోకంబున బొరలనేటికిమూఢబుద్ధివగుచు
నెవ్వడుజనియించు నెవ్వడుమృతిబొందు దెలియబల్కుమునాకుతేటపడఁగ
నీదేహసంఘంబులెంచిచూచినజల బుద్బుదంబులక్రియ బొల్చుచుండు
సత్వాదిగుణములచ్ఛప్రమాయదోఁగూడి సకలశరీరముల్సంభవించు
సాత్వికంబునసురలు రాజసమువలన
మనుజులుమహోరాగమైన తామసమువలన
మృగచయంబుపుట్టుద న్మిశ్రములను
దలపబహుజంతకులములై నెలయుచుండు,

క॥ గురుసంసారభ్రమణుల। కరుదేలమపూర్వజన్మకర్మానుభవం
బిరవొందుసుతలకైనను। నరులనగానెంతవారు నలిపదక్షాక్షి.

క॥ కొందఱుకాలంబనుచును। గొందఱుకర్మంబటంచుగుణములటంచుం
గొందఱుపంచాత్మకమని। యందురుతనుకారణములుహరినిభమధ్యా.

గీ॥ జననమయ్యెననుచుసంతోషమరిదరు।మృతముజెందెననుచు వెతలబడరు
ధీరులైనవారుదేహంబువీక్షించి।భ్రాంతినొందరెపుడుపద్మనేత్రి,

క॥ అవ్యక్తమునజనించును। సవ్యక్తమునందయుణగు నామధ్యమున
న్సవ్యక్తముగావెనయును। భవ్యమతీతనువునిమిషభంగురమరయన్,

క॥ ఎప్పుడుగర్భగతుండగు। నప్పుడయాదేహినాశమందుటసిద్ధం
బొప్పగవిధివశగతినగు। నుప్పతిలుటచచ్చుటయు మహోత్పలగంధి,

ఉ॥ కొందఱుగర్భదేశముల గొందఱుసంభవమైనమాత్రనే
కొందఱుయౌవనంబునను గొందఱువార్ధకకాదశలయం
బందుదురెల్లజంతువులు నాత్మశుభాంతరకర్మరీతులం

కొందిసుఖాసుఖంబులు ప్రసిద్ధముగా భుజియింతురందఱున్.

క॥ పితృమాతృసురతసమయో। ద్గతతేజోరక్తమిశ్రితాజనితంబై
వితతంబై తనువలరును। నతియున గాబురుషుడనగ షండుడనంగన్.

గీ॥ సుకృతదుష్కృతములు సుఖదుఃఖములుమహో
విద్యలర్థములును విభవములును
ఆయువును శుభంబు లజుడువ్రాసినయట్ల
యనుభవింపుచుందు రఖిలజనులు.

క॥ అనతిక్రమమగుకర్మము। ఘనతర కాలంబుగడవ గారాదుభువి
న్దనువులుశాశ్వతములుగా। వనయము శోకింపదగునె యబలా నీకున్.

గీ॥ నిక్కమనరుజనులు నెలతల స్వప్నంబు
సత్యమగునె యింద్ర జాలవిద్య
యాకశేభరంబు లెన్నిభంగులనయిన
శాశ్వతంబులౌనె చంచలాక్షి.

సీ॥ పెక్కుజన్మంబులనేకంబులై యుండ నిప్పుడీవ్యామోహమేటికిగలిగె
నెక్కడజనకుండు నెక్కడజననియు నెక్కడనందనుండెంచిచూడ
నెక్కడవల్లభుండెక్కడప్రియురాలు దయివమాయాకల్పితములుగాక
నిజదేహజములంబ వీక్షించితుడంచు కించిజ్ఞవగుచుశోకింపదగునె
రక్తమాంసపు రీషమూత్రాస్థినిచయ
పూయమేదోవసాశుక్ల హేయమగుచు
నస్వతంత్రంబ శాశ్వతంబయినవట్టి
తనువుపై కాంత సేయుట ధర్మమగునె.

క॥ తపములవిద్యలబుద్ధిని। జపములమంత్రౌషధములు సత్క్రియలమహా
నిపుణతలనెంతలవారికి। విపులంబగుమృత్యుభయము విడుచునె చెపుమా

గీ॥ మేనిపీడపగిదిమృత్యువనుభవింప। జనులకెట్లుసుఖముసంభవించు
వ్యాఘ్రిమెదుటనుండ వనమృగంబులకును। పోషకమగునె మేతలారగింప,

వ॥ అనిచెప్పి వెండియు నమ్మహాత్ముండిట్లనియె,

శా॥ ధీరోదాత్తుడవైనచింతువిను సాధ్వీ సంచితాగామిక
ప్రారబ్ధాఘములెల్లబాయుటకు నశ్రాంతంబుసద్భక్తితో
నారాధింపుము నీమనంబున విరూపాక్షుంజగద్రక్షకుం
గౌరీవల్లభునీలకంఠునభవుం గంగాధరుంశంకరున్.

క॥ అనియానతిచ్చియిక నీ। మనమున శోకోపశమన మయ్యెనొ లేదో
వినుపింపుమనిన యోగీం। ద్రుని గనుఁగొని యింతి పలికె దుఃఖితమతియై.

మ॥ వరయోగీంద్ర భవత్కటాక్షమున భాస్వన్ముక్తి చేకూఱె నే
నరయన్బాంధవభర్తృపుత్రకుల బాయం ద్రోచియే కాంగినై
గరళక్లిష్టశరీరనైతినిక శోకవ్యాకులన్నాన్నపగా
మరణోపాయము దక్కనొండుగలవే మంత్రౌషధప్రక్రియల్.

వ॥ అట్లుగావున నేను నీ బాలకసహితంబుగా నరిగెద మరణోపాయంబెఱిఁగింపవలయునని దయిస్వరసంబు దోపం బలికిన యా రాజపత్నివాక్యంబులాకర్ణించి కారుణ్యార్ద్రచిత్తుండై యమ్మహానుభావుండు సకలధర్మజ్ఞుండును గృతజ్ఞుండును గావున బూర్వోపకారంబు దలంచి మృతుండయిన శిశువు సమీపంబునకు వచ్చి.

ఋషభయోగీశ్వరుండు మృతుండైన రాజకుమారుని బ్రతికించుట.

ఉ॥ భూవినుతప్రభావుఁడగు పుణ్యుఁడు నా ఋషభుండు మంత్రసం
భావితమైన భూతికర పద్మము నందు ధరియించి దీర్ఘని
ద్రావశుఁడయిన బాలుఁగని తన్ముఖమందిడి క్రమ్మరంగ సం
జీవితుఁ జేసె నప్పుడతి చిత్రముగా జనులెల్ల జూడగన్.

క॥ మెల్లనె కన్నులు విచ్చుచు। బల్లవితేంద్రియుఁడునగుచు బాలకుఁడంతం
దల్లిగనుఁగొని మందిరం। జిల్లగనాక్రందనంబు జేయఁదొడగెన్.

క॥ చచ్చిన బాలుఁడు గ్రమ్మఱ। విచ్చేయుట దలప నెంత వింతయనుచు దా
రచ్చటి నగరేశాధికు। లచ్చెరువుగ జూచితపుడు హర్షము వెలయన్.

ఉ॥ క్రొన్నెలవంటి నెన్నుదుట కుంతలము ల్వ్రాలయుంగనున్న యా
చిన్నకుమారుగాంచి మది చెన్నెనలారద దీయమాత దా
గన్నుల హర్షబాష్పములు గ్రమ్మగ బాలకునెత్తి ప్రేమతో
జన్నులు నేపబాలొసగి సాధుజడాకృతి నుండెనయ్యెడన్.

చ॥ పరమితపోబలాఢ్యుఁడు కృపానిధియుం ఋషభాఖ్యయోగియ
య్యిరువురదేహయుగ్మమున నీశ్వరమంత్రపవిత్రభూతిచే
గరమనురక్తిలేపనము గానొనరించిన యంతమాత్రని
ష్ఠురవిషవేదనల్విడిచి శోభితవజ్రశరీరులైరొగిన్.

సీ॥ ఆ రాజపత్నియు నా రాజనందనుం డత్యంతరుచిరదేహములు దాల్చి
యుంద్రవైభవశతంబినుమడించి భంగినతిశయానందసౌఖ్యంబు గాంచి

పాదపద్మమ్ములపైబడియున్న యయ్యింతిగనుఁగొని ఋషభుండు కరుణ దోఁప
బలికెనో వత్స నీవిల చిరంజీవినై యుండుము పుత్రసామ్రాజ్యయుక్తమగుచు
నెంతకాలంబు జీవింతు వంతతడవు నీకు ముదిమియు దెవులును లేకయుండు
నీతనూజుండు విద్యాసమేతుఁడయి సదన్నుకనిచ్చోటనుండుము వనజనేత్రి.

క॥ భద్రాశ్వ్యస్పహా పాత్రుఁడు। భద్రయుతుండగునటంచు బాలకునకుదా
భద్రాయువనఁగఁ బేరిడి। భద్రగతిం జనియె యోగపారగుఁడంతన్.

వ॥ ఇట్లమ్మహానుభావుండైన ఋషభయోగీంద్రుండు మృతుండైన రాజనందనుని మహేశ్వర మంత్రపూత భస్మప్రభావమున గ్రమ్మఱ సంజీవితుం జేసి యథేచ్ఛాగతిం జనియెనని చెప్పి వెండియు నమ్మహామునులకు సూతుం డిట్లనియె.

మ॥ మునినాథోత్తములార మీరు వినుఁడీ ముక్కంటిపూజామాహాత్మ్యము
న్మానుసేఁ జెప్పిన వేశ్యపింగళయనం బొల్పారుపూబోణి న
జ్జనసంస్తుత్య మహాప్రభావ వగునా చంద్రాంగద క్ష్మాతలే
శునిసీమంతినికిం జనించె మరలన్ శుంభత్సువర్ణాంగియై.

క॥ ఆకన్యామణి నైషధ। క్ష్మాకాంతుని పుత్రికీర్తి మాలిని యనగా
లోకమున వెలసి సౌందర్యాకార విలాసములసురరంభయనంగన్,

క॥ ఆదాశార్ణమహీపతి। గాదిలి పుత్త్రియును భావసమేతముగా
మోదమున వైశ్యపురమున। సాదరమతి నుండెనపుడు సరసులు వొగడన్,

క॥ ఆబాలుఁడు నానాటికి। ప్రాబల్యకళావిశేష పారీణుండై
శ్రీబాలచంద్రుకైవడి। ధీబలయుతుఁడగుచు మెఱసె తేజంబెసఁగన్.

క॥ ఆరాజకుమారునకును భూరిగుణుండయిన వైశ్య పుత్రకుఁడు మహా
ధ్రారుఁడు సునయుండనువాఁ డారయనఖుఁడయ్యె నచట నతిశయమైత్రిన్,

గీ॥ కాంచనాంగదకుండలకంకణాది। భూషణంబులు ధరియించి పౌతు గూడి
బాలక్రీడలను జోడు బాయకుండు। రనుదినము వైశ్యరాజనందనులు ప్రీతి

శా॥ ఆవైశ్యప్రభుఁ డంత బాలకుల యోగ్యత్వంబు వీక్షించి భూ
దేవశ్రేష్ఠులచే యథావిధిగ నాదిక్ప్రాప్తసంస్కారులం
గావింపం గురుసన్నిధానమున దక్షత్వంబులూహింపనా
నావిద్యాభ్యసనంబొనర్చిరి ప్రయత్నంబొప్ప నయ్యిద్దరున్.

క॥ జననాథతనయుఁ డనఘుఁడు। జననికి నప్పరిని నిర్విచారత్వమునన్
ఘనపతి నుండగ గాలము। చని తొమ్మగ బడియు నారు సంవత్సరముల్.

సీ॥ చిరతరకీర్తి పూజితసదాశివమూర్తి జయవర్తి శివయోగి చక్రవర్తి
గతజీవుడగు బాలు బ్రదికించిచనిసయా ఋషభాఖ్యసద్గురు ఋషభుడంత
నా వైశ్యపురమునకరుదెంచెనో యనాడు ఘనతరస్వచ్ఛందగమనమొప్ప
సమ్మహామహు గాంచియమ్మాతృతనయులు భయభక్తివినయసంభ్ర
మములు గదుర । నెమ్మనమ్ముల నాత్మదయి నమ్ముగాగ । దలపుచు దదీయ
పాదపద్మముల వ్రాలి యున్న వారల నతిమైత్రి నూరడించి యెలమి నా
రాజతనయునకిట్టులనియె.

శా॥ బాలా క్షేమమె నీకు నీజననికిన్ భద్రంబె నీ వెప్పుడున్
శూలింధ్యానమొనర్తు వే గురులకున్ శుశ్రూష గావింతు వే
శీలంబొప్ప వసింతు వే చదివితే శిక్షాది గ్రంథముల్
వాళిమ్ముమ్ముదలంతు వే సతతముల్ హర్షంబుతో నుందు వే.

మ॥ అని వాత్సల్యము దోపబల్కగను మత్యబ్జాక్షియాత్మీయనం
దను యోగీంద్రుని పాదపద్మములమీద న్వైచి యాబాలకుం
డనఘా మీ తనయుండు శిష్యుడును దథ్యంబారయన్ వీని జీ
వనసంయుక్తుగ జేసినాడవు గురుస్వామీ కృపాంభోనిధీ.

క॥ పతిబాంధవవిరహితనే । నితరంబేమియు నెఱుంగ నిబ్బాలకు నిం
మతిమంతుని గావింపుచు । నతిశయమొప్పవ వెలయు ననుష్యునారయవలయున్

వ॥ అని ఇవ్విధమునం బలికిన యా రాజపత్ని వాక్యంబులకు సంత
సిల్లి మహామంతుండైన ఋషభయోగీంద్రుడా రాజనందనునకు సన్మార్గం
బుపదేశించి కృతార్థుం జేయవలయునని మనంబున నిశ్చయించి యుక్కు
మారును ద్దేశించి యిట్లనియె.

ఋషభయోగీశ్వరుడు భద్రాయువునకు నష్టాదశపురాణ
రహస్యంబులుపదేశించుట.

ఉ॥ శ్రీగురుదేవహేళనము సేయగరాదు పురాణ వేద శా
స్త్రాగమధర్మముల్ విడువ రాదు మహీసురరాజదేవతా
జ్ఞాగతిమీఱరాదొగి మృషల్ వచియింపగరాదు నిత్యమ
భ్యాగతపూజ మానకుడు వరజనరాజనరేంద్రనందనా.

క॥ గురుగోబ్రాహ్మణపూజా । పరతన్వర్తింపుమెప్పుడు వర్ధనములకుం
బరసతులకాసజెందకు । నిరతసదాచారధర్మనియుతుడవగుమీ.

క॥ స్నానజపహోమతర్పణ । దానములను విప్రదేవతాగురుపూజా

మానితకార్యములనునీ। మానసముననలసవృత్తి మానగవలయున్.

క॥ కోపమువిద్వేషంబును। తాపమునాక్రోశవృత్తిదంభమునుదురా
లాపంబులుపైశున్యము। పాపవిచారములువిడువు భద్రగుణాఢ్యా.

క॥ నిరతమువిషయాసక్తి। స్ఫురితమన్యోవృత్తిసాధ్వసూయయుహింసా
పరతయునాత్మస్తుతియును। బరనిందయొనర్పవలదు పార్వతితనయా.

క॥ అత్యాహారమతిశ్రమ। మత్యాలాపములుమఱియు నతిశయకోపం
బత్యుత్కటమగునిద్రయు। నత్యాకాంక్షయునువిడువుమనవరతంబున్.

క॥ జనకశ్వశురసతీగురు। జననీబుధభాషణములు సమ్మదమొప్ప
న్వినివిశ్వసింపుముమది। ననయమునిష్కపటువచనమదినమ్మదగున్.

క॥ కృపణుననాథులవృద్ధుల। నపరాధవిహీనుబాలు నబలనభాస్వ
త్కృప వెలయగరక్షింపుము। తపనీయాదికములొసగిదాక్షిణ్యమునన్.

సీ॥ బంధుమిత్రులయెడభావంబునిలుపుముకృపగల్గియుండుదుఃఖితులయందు
సజ్జనులందుహర్షంబుగావింపుము కుజనులవీక్షింపుకోపదృష్టి
శరణాగతుండయినశత్రువునైనను జంపగావలదునిశ్చయముగాను
ఎలమిపాత్రాపాత్రమెవ్వరైనవేడిన లేదనకిమ్ముదేహాదులైన
దల్లిదండ్రియుగురుడు నందనుడువిప్రు
డాచరించినయపరాధ మదిసహింపు
మాత్మరక్షాపరుండవై యనుదినంబు
నప్రమత్తుండవై యుండు మనఘచరిత.

క॥ కీర్తిమహాభూషణమగు। కీర్తియలక్ష్మీకరంబు కృతకృత్యతయుం
కీర్తిశుభంబగుగావున। కీర్తియుపార్జింపుమెపుడు కృతపుణ్యుడవై.

తే॥ హయగజాశ్వరత్నహాటకంబులనైన। నపహరింపధాత్రినకుయశంబు
విడువవలయుదానిగడుసత్వరంబుగ। తృణముగాదలంచిధీరవర్య.

క॥ గౌరీశ్వరపదభక్తుల। నారాధింపుముప్రసన్నులగునట్లుగసం
సారపయోనిధిమగ్నుల। నారసివారుద్ధరింతురనవరతంబున్.

క॥ ఆయుర్బలధనవిద్యా। శ్రీయుఃకీర్తిప్రతాపశీలంబులుక
మాఱియుత్తతవచ్చినచో। బాయకయవియనుభవింపు భవ్యవిచారా.

క॥ కాలముదేశమ్ముశక్తియు। దాలెస్సగదెలిసిచేయ దగుకార్యమునా
ల్యాలోచనపూర్వకముగ। మేలుగనెచ్చోటనైన మితహితవచనా.

క॥ జపహోమస్నానంబులు। దపములుపితృకార్యములను దత్పరమతివై

చపలత్వముడిగియుండుము। కపటంబించుకయు లేక కలుషవిదూరా.

క॥ దాక్షిణ్యసమేతుండవ। యాతురమతికార్థమొసఁగ మతిహృద్యతరం
బక్షీణమసందిగ్ధము। దక్షంబగుపలుకుపలుకఁ దగుదథ్యముగన్,

క॥ ఆపదలందును శత్రు। వ్యాపారములందుభీతి వలవదునీకుం
బాపములకుగురువిప్రా। లాపములకు వెఱచియుండు లాలితబుద్ధిన్.

సీ॥ పరులనెవ్వరినయిన బాధింపకుండుము పరులబాధలడంపు కరుణవెలయ
ఘోరదుష్టారినివారణంబొనరింపు బాహ్యగేహనుము ప్రిబరగవలదు
బంధుమిత్రజ్ఞాతిభార్యాసుతాతిథీ భోజనంబులసమముబుద్ధివగుము
విద్యాకథాధర్మవిహితవాక్యోపదేశములందుసతతనిశ్చలుడవగుము
ఏస్థలమునాథువిప్రభూయిష్టమగును। బుణ్యతీర్థంబులెచ్చోటబొందియుం
డు। శివనివాసంబులేభూమి జెలగుచుండు। నచటనిలువుమవశ్యంబుహ
ర్షమొదవ.

క॥ కులటావేశ్యాకాముక। ఖలసంగతదేశముల నొకానొకవేళ
న్నిలువకుముజగత్ప్రభువగు। నలినాక్షునిమదిదలంపుననారతంబున్;

క॥ ఎప్పుడుశాంతియుదాంతియు। నెప్పుడునుసుచివ్రతంబునెప్పుడుధర్మం
బెప్పుడుజితషడ్వర్గత। దప్పకవర్తింపుమీవు ధరణీశసుతా

క॥ యతులకువిప్రులకుపతి। వ్రతలకువరధేనువృషభరత్నములకుబు
ణ్యతరునదీనిజగృహదే। వతలకువందనమొనర్పు వాలాయముగన్.

గీ॥ భక్ష్యభోజ్యలేహ్యఫలపుష్పతాంబూల। వస్త్రభూషణాదివస్తువితతి
శివసమర్పితంబుజేసియాపిమ్మట। ననుభవింపవలయుననుదినంబు

శా॥ భద్రాచారపరుండవైనిరతమున్ బ్రాహ్మీముహూర్తంబున
న్నిద్రాశక్తిబరిత్యజించిశుచివై నిష్కల్మషత్వంబునన్
రుద్రాణీరమణుంగృపాగుణసముద్రుంశంకరుంశ్రీమహా
రుద్రున్ జిత్తమునంబజింపుమతిధీరోదాత్తభావంబునన్,

గీ॥ నిర్వికల్పముగనునీవాచరించిన। స్నానదానహోమ జపతపములు
ననుదినంబుఫలాపేక్షలుడిగిత। థ్యముగచేయుమీశ్వరార్పితములు,

చ॥ విహరణభాషణశ్రవణవీక్షణభోజనపానదానసం
గ్రహశయనస్థలంబులను రాజకళాధరుపార్వతీపతిన్
గుహజనకున్ వృషధ్వజుని గోత్రశరాసను దేవదేవుని
మ్మహితవిచారనీమదిని మాటికిసల్పి భజింపుమేర్పడన్,

మ॥ వరపంచాక్షరమంత్రపారకులు శైవాచారపారీణులీ
శ్వరభక్తుల్ భసితత్రిపుండ్రవిలసత్ఫాలప్రదేశాంచితు
ల్గురురుద్రాక్షమణిప్రదీప్తకరయుగ్ముల్ పూజ్యులైనట్టియా
పురుషశ్రేష్ఠులు నిల్చియుండు రెవ్వరుల్ భూతేశులోకంబునన్.

వ॥ అని చెప్పి వత్సా యివ్విధంబున ననేకపురాణంబుల యందు విస్తరింపంబడిన ధర్మసంగ్రహంబులన్నియు సంక్షేప రూపంబున నీకుం దెలియ నను గ్రహించితి నింక సమస్తపురాణగుహ్యంబును నశేషదోషహరణంబును బరమపవిత్రంబు సకల శుభప్రదంబు సర్వాపద్వినివారణంబును నగు శైవకవచంబు నుపదేశించెద భక్తిపూర్వకంబుగా వినుమని భద్రాయువు నుద్దేశించి ఋషభయోగీంద్రుం డిట్లనియె,

ఋషభయోగి భద్రాయువునకు శివకవచం
బుపదేశంబు చేయుట.

క॥ శివదాహ్వయుఁడై వసుధా, శివునకు వందన మొనర్చి సేమము వెలయన్
శివభక్తుఁడవగు నీకును, శివకవచ ముపన్యసింతుం జిత్తం బలరన్,

శా॥ చేతోజాతహరుం బరాత్పరు విభుం జిత్తంబునన్ నిల్పి వి
ధూర్తాశాగుండు జితేంద్రియుండును జితక్రోధుండునై లోకవి
ఖ్యాతంబైన షడక్షరంబు నగరన్యాసంబుగా వి చివా
చాతీతంబగు శైవవర్మమున రక్షాన్వితుండుం గాఁదగున్,

ఉ॥ ఘోరవిసత్పరంపరలఁ గుందుచు దైన్యపరీతవృత్తినం
సారగభీరకూపమున సైరిభలీల జరియించు నన్నును
ద్ధారితుఁ జేయుగాత బరతత్త్వమయుండగు శంకరుండు ల
త్తారకనామమంత్రము సదాదురితంబు లడంచు గావుతన్.

గీ॥ అణువులకు నెల్లనణువైన యప్రమేయు
శక్తిముల కెల్లనధికమయ్యు నట్టి విభుఁడు
దనరు జ్యోతిర్మయానంద ఘనుఁడజుండు,
చిన్మయాత్ముఁడు నన్ను రక్షించుఁగాత.

సీ॥ భూస్వరూపమున నేపురుషుఁడు సకల ప్రపంచంబు చానధరించు నెపుడు
జలరూపుఁడగుచు నేసర్వజ్ఞుఁ డిలఁ గల్గు నరులకు సంజీవనం బొనర్చుఁ
గాలాగ్నిరూపుఁడై కల్పాంతమున నద్రిలోకము లెల్ల నేవఁడు దగ్ధములు చేయ
వాయురూపమున సర్వవ్యాపియై యుండు గగనాకృతిని బూర్ణుఁ డగుచు వెల

యు, నట్టిలోకైకనాయకుఁ డష్టమూర్తి, సచ్చిదానందమయుఁడు వృష
భధ్వజుండు, సలిలవాతాగ్నిబాధలఁ బొలియకుండఁ, జిరకృపాదృష్టి నన్ను
రక్షించుఁ గాత.

సీ॥ తత్పురుషాఖ్యుండు తటిదగ్నివర్ణుండు పరశుహస్తుఁడు పూర్వభాగమునను
ఢక్కాక్షమాలాగ్నిధరుఁ డఘోరాకృతి దక్షాధ్వరధ్వంసి దక్షిణమున
రాజశేఖరుఁడు సద్యోజాతుఁ డభవుఁడు శ్రీసదాశివుఁడు పశ్చిమమునందు
మునివందితుఁడు చతుర్ముఖుండు త్రినేత్రుండు వామదేవుండుత్పార్శ్వము
నను॥ శుభ్రదేహుఁ డచింత్యుండు శూలపాణి, యుగ్రవిక్రముఁ డీశానుఁ
డూర్ధ్వమునను, సకలదిశల విదిక్కుల సంతతంబు, పంచవక్త్రుండు నన్ను
రక్షించుఁ గాత.

మ॥ శిరముల్ ఫాలము నేత్రముల్ శ్రవణముల్ జిహ్వల గ్రీవలున్
కరవక్షోధరకంఠపార్శ్వములు దక్షఃకోశకట్యూరులున్
జరణంబుల్ సకలాంగకంబులు మహాజన్యావళిన్ రక్షించు నీ
శ్వరుఁ డర్ధేందుధరుండు నీసనుండు లీలాగతిన్.

క॥ శూలాయుధుఁడు గిరీశుఁడు, కాలాంతకుఁడైన నీలకంఠుడు పగలున్
రేలును నను రక్షించును, లాలితకరుణాకటాక్షలక్షితముఖుఁడై.

క॥ చింతితఫలదుఁడు గౌరీ, కాంతుఁడు పరమేశ్వరుం డగణ్యుడు బాహ్యా
భ్యంతరదేశంబులను, న్నంతటఁ రక్షించుఁ గాత ననవరతంబున్.

గీ॥ నిలిచి హృచ్చండికయనించి నిదుర జెంది, మేల్కనినవేళ గాలమృత్యుహార
ణుం, డంబికారమణుండు దయం బకుండు ఖండపరశుండు నను వేడ్కఁ గాచుఁ గాత

వ॥ మఱియు నఖిల గిరిదుర్గమార్గంబులయందు నీలకంఠుండు
ను మహారణ్య ప్రవాసంబులయందు త్రిపురాంతకుఁడైన మృగవ్యాధుండు
ను దుర్గమతాభీల శాత్రవవ్యూహంబుల వలన భీషణాట్టహాసపరికంపితబ్ర
హ్మాండకోశుండైన వీరభద్రుండును గరితురగ రథపదాతి సమేతబహు
తరాక్షౌహిణీ శతపతి ప్రముఖులైన యాతతాయి సమూహంబువలన ఖం
డపరశుండైన మహాదేవుండును చోరారి గణంబుల వలనఁ ద్రిశూలధా
రుండైన యంధకాంతకుండును సింహవ్యాఘ్రభల్లూక వరాహాది క్రూర
మృగంబుల వలనఁ బినాకపాణియగు వామదేవుండును దుష్టాదిష్ట విషమ
హేరాత్పాత వ్యాధుల వలన జగదీశ్వరుండగు సాంబశివుండును నన్నుర
క్షించుఁ గాక యని పలికి మఱియు నప్పరమేశ్వరు నుద్దేశించి శ్రీనాంబన

ఓశివా సకల లోకైక నాయకా సకల జగదుత్పత్తిస్థితిలయకారణా చం
ద్రకోటీ రాభాను కోటి ప్రతీకాశా మృత్యుంజయా విరూపాక్షా వృషభ
వాహనా నాగేంద్ర భూషణా వ్యాఘ్ర చర్మాంబరధరా డమరుత్రిశూల
ఖట్వాంగ గదా ప్రాసభిండివాల నరవాల పాశాంకుశాద్యాయుధ పరి
శోభిత దీర్ఘభుజార్గళా సార్వకాలంబును మహా బలపరాక్రమ తేజఃకీర్తి
సంపన్నుండ నగునట్లుగా ననుగ్రహించి నన్ను రక్షింపుము సర్వవిషబాధ
లనుపశమనంబు నొందింపుము మదీయచోరగ్రహంబుల మారణంబుగావి
దళింపుము కూష్మాండ మారీగణ బ్రహ్మరాక్షస నివహంబులకు సంత్రా
సంబు గావింపుము క్షుత్తృష్ణాతురుండనగు నన్ను నాప్యాయనంబు నొం
దంజేయుము దుఃఖాతురుండ నగు నన్ను నానందుండ నగునట్లుగాఁ బ్రసా
దింపుము మరణభయంబు వలన సంజీవితుంగా నొనర్పుము నరకభయం
బులవలన నన్నుద్ధరింపుము శివకవచంబున నన్ను నాచ్ఛాదింపుము సదాశి
వుండనైన నీకు బహువందనంబులు గావింతుననుచు ననేకవిధంబులాఁ బ్రా
ర్థింపవలయునని చెప్పి వెండియు నా రాజనందనునకు ఋషభుం డిట్లనియె.

సీ॥ అవనీశనుత వినుమతిరహస్యంబై నకవచంబు నాచేతఁ గలితమయ్యె
నదియును బాపత్రయధ్వాంతమిహిరంబు దారుణాపద్విపవారణంబు
సకలసౌభాగ్యైకసామ్రాజ్యసదనంబు పశుపతికారుణ్యభాజనంబు
నీశైవకవచంబు నేకాగ్రచిత్తులై హితమతిఁ బఠియింతురెవ్వరేని
వారు శ్రీసాంబశివుని కృపారసమున,
నతిశయవ్యాధిమృత్యుంబయంబులుడిగి
చిరతరాయుష్కులగుచు లక్ష్మీకటాక్ష
పాత్రులై బహుసౌఖ్యము బడయగలరు.

క. కావున భక్తిశ్రద్ధా, ప్రావీణ్యములొప్ప నీవు పఠియింపుము రా
జ్యావహుఁడవగుదు విప్రుండు, కైవల్యపదంబుఁ జెంద గాఁగలవుసుదర్.

క॥ అనియానతిచ్చి క్రమ్మఱ, మనుజేంద్రతనూజునకు సమంత్రకముగ ద
త్తనువున భస్మలేపన, మొనరించెను యోగిచంద్రుఁ డుజ్జ్వలకరుణన్.

క॥ అగణితవాత్సల్యమునన్, ద్విగుణీకృతషట్సహస్రదీర్ఘ్యమదేభం
ద్రగరిష్ఠబల మొసంగెను, జగతీవరనందనునకు సంయమికరుణన్.

గీ॥ నిరుపమానకాంతినిశితధారంబున చంద్రహాస మొకటి శంఖ మొకటి
సౌమతేయునకు బ్రసన్నదృష్టి నొసంగి, హితము వెలయ యోగి యిట్లులనియె.

వ॥ నిఖిలనిగమగుహ్యంబైన శైవకవచంబుపదేశించి నీకువాత్స
ల్యంబున ఖడ్గశంఖంబులొసగితిం గావున రాజనందనా యేతత్ప్రభావము
జెప్పెద సుస్థిరుండవై వినుము ఈఖడ్గంబు మంత్రతపస్సంభావితమును సునిశి
తధారమును సకలాదినిషూదనంబును నైయుండు దీనింగాంచిన శాత్రవుండు
కృతాంతోపమితుండయినను విగతప్రాణుండగు నేతచ్ఛంఖనినాదంబు వి
నినప్రతిబంధిజనులు సన్నస్తశస్త్రులును విచేతనులును మూర్ఛాగతులు
నై భూతలపతితులగుదురీసాధనంబులు రెండును బరసైన్యవినాశకములును
స్వపక్షసైన్యతేజశ్శక్తివివర్ధనంబులునై యుండు నీవిమ్మహాశైవకవచము
వలనను ఖడ్గశంఖప్రభావమువలనను ద్వాదశసహస్రనాగబలమువలనను
భస్మధారణసామర్థ్యమువలనను శత్రుభూపతులబరాజితులంగావించి పి
త్రీయంబయిన భవత్రాజ్యమున నభిషిక్తుండవై యనేకసంవత్సరములు సా
మ్రాజ్యభోగముల ననుభవింపఁగలవాడవని యానతిచ్చి సమాత్యకుండయి
న భద్రాయువు నాశ్వాసించి మహానుభావుండయిన ఋషభయోగీంద్రుం
డు నయ్యిరువుర చేతఁబూజితుండయి యథేచ్ఛావిహారమునం జనియెనని
చెప్పి సూతుండమ్మహామునీంద్రులకిట్లనియె.

సీ॥ మునివరోత్తములార వినుఁడిమ్మహాశైవకవచంబు సర్వరక్షాకరంబు
నిర్మలహృదయులై నిరతంబు సద్భక్తి బఠనంబుచేసిన భక్తులకును
బహుతరైశ్వర్యసంపదలు ప్రాపించిన గలుషబృందంబులు దొలఁగిపోవు
సకలశుభంబులు సమకూఱు నెప్పుడు నిష్టార్థసంసిద్ధి నెసఁగుచుండు
బుత్రమిత్రకళత్రాదిభోగభాగ్య।సౌఖ్యములు చెందు జేకూఱు సమ్మదంబు
శ్రీసదాశివుకరుణ చేసిద్ధముగను। వారలకు సంఘటించు కైవల్యపదము.
గీ॥ ఆనృపాలసతియు నాత్మజుండును దాను। రాజకళలు వెలుఁగ రమ్యవృత్తి
నద్రిజాకుమారులట్టుల చెలువొందె। విగతశోకులగుచు వెలసిరపుడు.

వజ్రబాహుని మగధదేశపురాజు జయించుట.

శా॥ ఆదాశార్ణకవజ్రబాహుబుడు స్వరాజ్యంబుప్రమాదంబుతో
నాదిక్షత్రచరిత్రనేలఁగ దదీయారాతిరాణ్మాగధుం
డాప్రదేశంబునపై నిశాగ్రగణులు రాష్ట్రక్షోభకార్యంబు బా
హాదర్పోద్ధతులై యొనర్చిరి జిగీషాయత్తులై యంతయున్,
చ॥ పురములుగాల్చి కూపములు పూడిచి పేటలు దోఁచికోటలున్
ధరబడద్రోచి భూరుహవితానములన్విదళించి గోధనో

త్కారములుసంగ్రహించి వనితామణులం జెరపట్టి సైనికు
ల్దెరువులుగట్టిభూప్రజ నతివ్యథనొందగ జేసిరయ్యెడన్,
ఉ॥ ఆగమథాధినాథుడగు హేమరథుండుదశార్ణభూమికిం
సామజఘోటకాద్యఖిల సైన్యముతో రణకాంక్ష జేరినం
భీమచమూసహస్రపరి వేష్టితుడై తగవజ్రబాహుడు
ద్దామబలుండెదుర్కొనియె దన్మగధాధిపవాహినీతతిన్,

వ॥ ఇట్లుభయసైన్యంబులుం దలపడి దేవాసురులవిధంబునం బోరాడుచున్నసమయంబున.

మ॥ గురుశౌర్యుండగువజ్రబాహుడు లసత్కోదండియై కాండియై
సరథుండయి మగధేశసైన్యముల భాస్వద్బాణవర్షంబులం
గిరిగంధర్వరథాఘమెల్లను విభగ్నంబై ధరంగూలగా
బరపెన్ దుస్సహతేజుడయి సమర భూభాగంబునం వ్రేల్మిడిన్,
మ॥ జవనాజిహ్వగవర్షముల్ గురియు దాశార్ణక్ష్మాపాలుయు
ద్ధవిధిన్ఖ్యాతిన్ సహింపలేక మగధేంద్రవ్యూహమక్షౌహిణీ
నవకంబుద్ధతిజుట్టుముట్టుకొని సేనానాయకోపేతను
య్యవనీనాథునిసైన్యముంబొదివె నస్త్రాసారధారాహతిన్,
క॥ ఘోరారివీరవిశిఖా। సారంబునవజ్రబాహుసైన్యంబునహ
స్త్యారోహకయారోహక। సారథిరథికాదులెల్ల సమసిరనేకుల్,
క॥ వారునుబిరుదివియుకతమ। పౌరుషములు మెఱయమగధపతిసైన్యమునన్
వారణవాజిస్యందన। వీరభటులగూల్చి రపుడువిస్మయ మొదవన్.
మత్తకోకిల॥ ఈ తెఱంగున రెండుసేనలు హెచ్చుతగ్గులులేకవి
ఖ్యాతిబోరుచునుండనందు దశార్ణయోధులువిద్విష
చ్ఛాతబాణపరంపరాహతి జర్ఝరీకృతదేహులై
భీతులైరణభూమి కేగి రపేతసాహసశస్త్రులై.

వ॥ తదనంతరంబున.

క॥ అలఘుప్రాభవయుతులై। చలమునన మ్మగధరాజ సైన్యంబులుదో
ర్బలమెసగదశార్ణునితో। దలపడిపోరాడిరపుడుదర్పోద్ధతులై.
ఉ॥ కొందఱుచాపదండమును గొందఱుకేతువు గొందఱశ్వము
ల్గొందఱుసారథింరథము గొందఱుఖడ్గముఖేటకంబునున్
గొందలమందజేసిధర గూల్చిపడంపసి వజ్రబాహునిన్

సందిటఁబట్టికట్టిరి భుజాబలశోభితులాతనిం బురన్.

గీ॥ ఇట్లుబంధించి తెచ్చి నిజేశ్వరునకు । నొప్పగించి తదాజ్ఞ చేనుత్సహించి
దండనాయకముఖ్యులుద్దండవృత్తి । బట్టణంబుచరాచ్ఛూర బట్టిరపుడు.

క॥ గజవాజీరథోష్ట్రింబుల । నజగోమహిషాదికములనంబరతతులం
గజగమనలవారి యుంచిరి । రజతస్వర్ణధనధాన్యరత్నావళులన్.

వ॥ ఇవ్విధమున నమ్మాగధప్రధానులు రాజభవనముఁ జొచ్చి యందు భాండాగారము నంగలుయనేక ధనకనకమణి భూషణాంబరములును సువర్ణ రజతగజదంత మయములయిన శిబికాశయ్యాసనములును మొదలయిన సమస్తరాజద్రవ్యములన్నియు దన్మహిషీసమేతముగా నపహరించి నిర్భయత్వముగా నిజనగరమున కేగుచున్న సమయమున నద్దేశంబంతయు నరాజకంబయి మగధసైన్యపరిక్షుబ్ధంబయ్యె నంత బాలవృద్ధవనితాజనంబులు భయాక్రందనంబులొనరింపుచు భ్రష్టధనధాన్యపశుభూషణాంబరులయి యథేచ్ఛాగమనములం జనుచుండిరంత.

మ॥ మగధేశుండు దశార్ణదేశముల శుంభద్విక్రమాభీలుఁడై
తగసప్తాంగములం హరించెనను వృత్తాంతంబు దేశాగతా
ధ్వగబృందంబు వచింప రాజసుతుఁడౌ భద్రాయువాలించి పు
న్నగరాజప్రతిమానరోషమున జన్యాక్రాంతికుద్యుక్తుఁడై.

భద్రాయువు మాగధుని జయించి తనతండ్రికి
మరల రాజ్యమిచ్చుట,

మ॥ గురుదత్తోచితఖడ్గశంఖధరుఁడయి కోదండభృత్పాణియై
శరసంపూర్ణనిషంగుఁడై కవచియై శౌర్యప్రభావాఢ్యుఁడై
సరథుండై తగ వైశ్యనందనుఁడు దాసారథ్యముం జేయఁగా
ధరణీభాగము కంపమొందఁగ నిర్యద్దాశార్ణకక్షోణికిన్,

చ॥ ఖగపతి నిర్జరసుధాహరణార్థము దివంబున కేగుచాడ్పునం
భృగుపతి కార్తవీర్య పృథివీశువధింపఁగబోవు పోలికం
మృగపతి కుంభికుంభముల మీఁదికిఁ బ్రాలువిధంబు దోఁపగా
మగధపతిన్ జయింపఁగ కుమారవరుండరుదెంచె నుద్ధతిన్.

క॥ చనిచని నిజరాష్ట్రంబున । గనుగొని యొనపేతవస్త్రకన్యావృషణీగో
ధనమును విద్రావితమును । జనితాక్రందనము నైన సకలజనంబున్,

శా॥ చండక్రోధము మీఱ మాగధుల సత్సైన్యంబుసాత్తెంచి

దండజ్యారవమాచరించి సకలాస్త్రంబుల్ప్రయోగించియు
ద్దండాటోపముజూపి శత్రుపటలిన్ ధాత్రీస్థలిన్ గూల్చె వే
దండాశ్వధ్వజినీచయంబుల మహా దృప్తిన్ కుమారోత్తముల్.

క॥ వారును గ్రమ్మఱ బహువిధ, దారుణఖడ్గాదిశస్త్రధారాహతిచే
నారాను తునొప్పించిరి, సారభుజాశౌర్యధైర్యసంపద వెలయన్.

గీ॥ ఇవ్విధంబునఁ దొడరి వారేయునట్టి, యస్త్రవర్షంబు సైరించి హస్తిలీల
భవ్యతరశైవకవచ ప్రభావమునను, సంగరస్థలి ధీరుడయి సంచరించె.

క॥ మఱియును మాగధబలముల, కరితురగపదాతిరథనికాయంబుల భీ
కరలీలం ద్రుంచి దానొక, యరదమును గ్రహించె రథికు హతుఁ జేసి తగన్.

క॥ ఆరథమున వైశ్యాత్మజ, సారథికుండగుచు సమదసాత్వవిలస
త్సారంగ మధ్యమునఁ గం, ఠీరవగతి మెలఁగె నతిదృఢీకృతతనుఁడై.

వ॥ ఇట్లు రథారూఢుండయిన యారాజకుమారులఁ గాంచి మాగధులు సహింపఁ జాలక చతురంగబలంబులతోడ దలపడిన సక్రోధుండయి యారాజగజటి శౌర్యోద్రేకంబున భుజగంబులం గాంచిన విహంగవల్లభుండునుం బోలె వారల వెనువెంటనంటం దాకి కమలాకరంబునం గేళిసలుపు కలభంబు చాడ్పున నయ్యోగంబులోనఁ జొచ్చి బ్రహ్మాండ పరిస్ఫోటితంబుగా సింహనాదంబొనరించి శరాసనంబు సజ్యంబు గావించి కఠోరనిర్ఘాతప్రతీకాశంబులై నవత్స దంతశిలీముఖ భల్లార్ధచంద్రకూర్మనఖర క్షురప్రముఖ ఘోరనారాచ పరంపరల బ్రయోగించి నీరసారణ్యంబుల దహించు దవానలంబు తెఱంగున నబ్బలంబులన్ జర్ఝరీభూతశరీరులం గావించి బలులువడం జేయుచున్న సమయంబునఁ గూలెడు తురంగంబులును వ్రాలెడు మాతంగంబులును గ్రుంగెడు శతాంగంబులును నొఱలెడు కాల్బలములును ఖండీభూతములై సమస్తంబులును నిక్కృత్తంబులయినకటి కంఠప్రదేశములును భగ్నములయిన జానుజంఘులును తెగిపడిన బాహువులును శకలంబులయిన సర్వావయవంబులు దునియ లయిన దివ్యాయుధ విశేషములును విభ్రష్టములయిన భూషణవ్రాతంబులును విచ్ఛిన్నంబులయిన కేతనఛత్రచామరములును విశీర్ణంబులయిన తనుత్రాణంబులును విభిన్నంబులయిన మురజమృదంగ పటహకాహళ నిస్సాణాదికంబులును వినర్ధమానంబులయిన శోణిత నదీప్రవాహంబులును విజృంభమాణంబులయిన భూతభేతాళ కలకలారావంబులును గలిగి సంగ్రామరంగంబ

త్యంతభీషణంబయియుండె నయ్యవసరంబున.

క॥ జన్యంబుసేయనొల్లక। దయిన్యంబును జెందిమదికి దత్తరమొదవం
సైన్యేశులుహరిగాంచిన। వన్యేభములట్లఁ జనిరవారితభీతిన్.

ఉ॥ హైమరథుండుభీతిజను నాత్మబలంబుల గాంచిపల్కె నీ
భీతిబలోద్ధతుండెవఁడొ పీనిమదంబణగింతురందు సం
గ్రామమునందుశూరులు పరాజితులయ్యుచనరాదటంచుదా
సామవచఃప్రసంగముల సైనికులన్మరలించె గ్రమ్మఱన్.

వ॥ ఇట్లు మాగధరాజ ప్రయత్నమున నెట్టకేలకును సైనికులు మరలి చతురంగ బలసమేతులయి చనుదెంచి యొక్కుమ్మడి నాబ్రద్దాయువుం జుట్టుముట్టి యనేక విధములయిన శక్తి శూల పరశ్వధ భిండివాల గదాకుంత తోమరచ్ఛురికా ముసలాదిసాధనములనొప్పించిన నతడట్టహాసంబుసేసి రుషబరొగిండ్రుం దన మనమునం దలంచి కరాళ మృత్యుజిహ్వాభీలంబును మహోగ్ర ప్రభాజాలమును దగ్ధగాయమానమునునైన కరవాలము కేలనమర్చి ఝుళిపించిన దద్దర్శన మాత్రమున శిఖిశిఖాజాలముడగ్గత్రిన శలభముల విధమున పంచత్వము నొందువారును విన ప్రభావమునం జెంది పాదాక్రాంతులగు వారును మహాభయభ్రాంతులయి గంపమునొందువారునునైయున్న సమయమున వెండియు నమ్మహాబలుండు రోదసీ కుహరపరిపూర్ణముగా శంఖధ్వానంబు జేసిన దదీయభీషణఘోషణంబాలకించి యమహ్మాగధులు మూర్ఛాగతులయి రథికసారథి నిషాది సాది పదాతిసహితముగా బరిత్యక్త శస్త్రాస్త్రులయి భూతలమునబడియున్న వారలంగని యతండు ధర్మశాస్త్రమర్మజ్ఞుండుగావున మృతప్రాయులు నిరాయుధులయిన పురుషులు వధ్యులుగారని వారలవిసర్జించి రణాంగణమున బద్ధుండయియున్న నిజజనకుని బంధముక్తుంగావించిన గ్రమ్మఱదత్పత్ని నివహమును దత్ప్రధానబంధుజన పురోహితప్రముఖ పౌరజానపదవర్గములును మఱియును గోవృషాదికములును బంధనిర్ముక్తతనొందించి విషాదవ్యాకుల చిత్తులయియున్న వారల నందఱ నత్యంత మధురాలాపములననునయించి యనంతరంబ మదీయరాష్ట్రభంగంబు గావించిన యిద్దురాత్ముల మానభంగంబుచేయుట యుచితంబనినిశ్చయించి.

మ॥ మగధాధీశ్వరుడైన హైమరథ దుష్కర్మనంబు దూలించి పా
జిగజస్యందనతత్ప్రధానసకల సీబందువర్గంబుతో

మగుడఁ బుద్ధినిఁ జేసితోడ్కొనుచు శుంభద్విక్రమోల్లాసుఁడై
నగరద్వారముఁ జొచ్చె రాజసుతుఁడానందంబు సంధిల్లఁగన్,

గీ॥ లావుచెడి సంగరమునఁ బల్లాయు మానుతైన యోధులు గమ్మఱ నరుగుదెం
చి। జనక బాంధవ సచివాది సహితుఁడైన। రాజపుత్రుని గని రిపు హర్షణంబు వెలయ।

మ॥ కనియీ పుణ్యుఁడు సిద్ధుఁడో ఖచరుఁడో గంధర్వుఁడో యక్షుఁడో
వనజాతాసనుఁడో హరుండొ హరియో వజ్రోల్లసత్పాణియో
యనుచుం సంశయమగ్నచిత్తముల సత్యాశ్చర్యముం బొందుచున్
జను లెల్లన్ వినుతించి రప్పుడు మహోత్సాతంబు సంధిల్లఁగన్.

క॥ మృతసములమగు మసంజీ। వితులంగావించె నతని విక్రమగుణముల్
మదిదలప నమానుషములు। జితకాశి యితండు యోగసిద్ధుఁడొ చూడన్.

గీ॥ ఈ మహాత్ముని తల్లి హిమశైలకన్యక। యితని తండ్రి శంభుఁ డెంచిచూడ
గాక యున్న నొంటిగా నవాక్షోహిణీ బలము గెలువ నోరులకు లవియగునె.

వ॥ అని బహువిధముల బ్రశంసించుచున్న యాప్తప్రధానజనముల
తో దనవృత్తాంతము యథార్థముగాఁ దెలియం జెప్పి యనంతరంబ విస్మ
యావిష్టమానసుండును హర్షాశ్రుబిందుసందోహలోచనుండును నతిశయ
ప్రేమవిహ్వలుండునగు వజ్రబాహుని సమీపముకడకు వచ్చి.

క॥ తన పాదాంభోజములకు। వినయంబున మ్రొక్కియున్న విఖ్యాతయశో
ధను గనుఁగొని గాఢాలిం। గన మొనరించె ద్గురుండు కౌతుక మొదవన్,

క॥ ఆ వజ్రబాహుఁ డిట్లను। నీ వెవఁడవొ తెలియఁబలుకు నిజముగ మాకుం
దేవుఁడవో మనుజుఁడవో। ధీవర్య మదీయ భాగ్య దేవతవో తగన్,

క॥ శ్రీ మెఱయ బవత్సఖుఁడయి। భీమాహవరంగమున సుభీతిల్లక స
త్త్వమంబుగ జనుదెంచిన। యీ మంధర ధైర్యుఁ డెవ్వఁ డేర్పడఁ జెపుమా,

సీ॥ అలఘువిక్రమ నీకుఁ దలిదండ్రు లెవ్వరు నీ దేశ మెయ్యది నిశ్చయముగ
నీ ధైర్యమీ శౌర్యమీ తేజమీ బలం బరయంగ నితరులయందుఁ గలవె
దేవాసుర మనుష్యాదిప్తంబులయినను జగముల గెలువంగఁ జాలుదీవు
నీ పూర్వభవకృతానేకపుణ్యంబుల నభినుతి చేయ నాకలవియగునె
నాదు పత్నులహితులను నందనులను
నాదు రాజ్యంబు పురమునంతయును విడిచి
నాదుచిత్తంబు నీయందె నాటియున్న
దతిశయప్రేమబంధకం బగుట జేసి.

క॥ అని యడిగిన భద్రాయువు, కనుదమ్ముల హర్షబాష్పకణములు దొరుగన్
ఘనజలధరగంభీర, స్వనమున దానిట్టులని యెజనకునితోడన్.

ఉ॥ ఓయనఘాత్మ వీఁడును నయాంగదుఁడును వైశ్యతనూభవుండు భ
ద్రాయువు నాదుపేరును మదంబయు నేనును వీనియింటి న
త్త్రాయుత వైభవంబున హర్నిశమున్వసియింతుమెంతయు
శ్రీయను మీయమాత్యకథ యశేషముగా వివరింతుమీఁదటన్.

గీ॥ ఇపుడు పోయివత్తు నేవచ్చుదనుక నీ! జనని మగధవిభుని విడువవలవ
దనుచు విన్నవించి యాక్షణంబున నేగె, సఖుఁడుఁ దాను నాత్మ సదనమునకు

వ॥ అట్లరుగుదెంచి.

మ॥ జననీపాదసరోరుహంబులకు శశ్వద్భక్తితో మ్రొక్కి చ
య్యనఁ దా జేసిన కార్యమంతయును నాద్యంతంబుగా జెప్పిన
న్వినితన్మాతయు హృష్టయై నిజసుతున్ స్వేదెక్క నాశీర్వదిం
చెను బద్మాకరుఁడంతఁ గౌఁగిటను జేర్చెన్గారవంబొప్పగన్.

క॥ ఈ తెఱఁగున భద్రాయువు, మోత్సనమేతముగ వైశ్యమందిరమున వి
ఖ్యాతసుఖంబున నుండెను, జేతోమోదంబు వెలయ శీతత్పరుఁడై.

గీ॥ రణములో నొక్కరుండు శాత్రవులఁ గెలిచి
జయము చేకొనివచ్చె నిర్భయతగాఁగ
గురుకటాక్షంబుఁ జెందిన కుశలమతుల
కవని సాధింపరాని కార్యములు గలవె. అంత.

సూర్యాస్తమయవర్ణనము.

గీ॥ అదశార్ణక్షమాపాలు సనుఁగు సుతుని,
చండశౌర్య ప్రభాదంబు సైఁప లేక
భానుఁడు పలాయమానుఁడు పరచేచెననగ,
జరమశైలంబుమాటుకు జరిగెనపుడు.

క॥ మాగధుల నిజైశ్వర్య, త్యాగాపయశరిబనంగఁ దనరుచు రోధో
భాగంబున నల్దిక్కులఁ, బ్రాగల్భ్యముతోడఁ దిమిర పటలము పర్వెన్,

క॥ దేవజ్యేష్ఠుఁడు రాకుతో, భావికరగ్రహణమునకు సభకుఁ బాత్రమున్వర్ణ
భావించిన ముత్యములన, గా వెలసె విశుద్ధతారకానికరంబుల్.

ఉ. కంతుని మేనమామ శితికంఠుని యౌదల పువ్వు సింధుజా
కాంతయనుంగు తమ్ముఁడు జగజ్జనరంజనదర్శనుండు భా

స్వాంతునియుద్ధిసత్కలశ వారిధిముద్దుల పట్టితారకా
కాంతుడు చందమామకుతుకంబునఁదోఁచెనుదూర్పుదిక్కునన్.

గీ॥ సకలభువనజాలసౌధాగ్రతలమున. వెలుగుచున్న హేమ కలశమనఁగఁ
గానుపించెనపుడుగగనే దిరాకర్ణకుండలంబుచంద్రమండలంబు.

క॥ భద్రాయువువరకీర్తిన, ముద్రముదావెల్లివిరిసిభువనంబులని
ర్నిద్రగతినించెనోయన, భద్రకరజ్యోత్స్న వెలసెబ్రహ్మాండమునన్.

వ॥ ఆసమయంబున.

ఋషభయోగీశ్వరుండుచంద్రాంగదునియొద్దికిజనిభద్రాయు
వునకుగూఁతునిచ్చివివాహంబుసేయుమని యుపదేశించుట.

క॥ వృషభధ్వజావతారుఁడు, ఋషభుంతారాత్రియంమఋష్యులనుతింపన్
ధిషణప్రజ్ఞాబలుడై, నిషధేంద్రునిపురికివచ్చెనెమ్మదలిరన్.

వ. ఇట్లు విచ్చేసిన ఋషభయోగీంద్రునకుఁ జంద్రాంగద మహీ
పాలుం డెదుర్కొని యభివందనంబులు గావించి యర్ఘ్యపాద్యాది విధు
లంబూజించికనకాసనంబునం గూర్చుండనియమించియున్నసమయంబున
నన్నర నాథునితో యోగీంద్రుండిట్లనియె.

సీ॥ వినునైషధేశ్వరవినుపింతునొకవార్త దాశార్ణపతికి భద్రాయువనఁగ
జనియించినిజమాతృసహితంబుగాఁదమతండ్రిచేతనుబరిత్యక్తుఁడగుచు
నొకవైశ్యపురమునసుండనంతట గతప్రాణుడైయున్నయాబాలుమతల
సంజీవితునిజేసిశైవధర్మంబుపదేశించిధీమంతుఁజేసినాఁడ
నతఁడుమాగధుగెల్చిజయంబుగాంచి,
జనకునకుఁగ్రమ్మఱంగ రాజ్యంబునొసగె
నట్టిరాజాత్మజునకు నీయనుఁగుపుత్రి,
గీర్తిమాలినినిమ్మ సత్కీర్తి వెలయ.

క॥ అనియానతిచ్చిక్రమ్మఱఁ, జనియెనుయోగీశ్వరుండుచంద్రాంగదుఁడు
దనపత్నిసైమెనసీమం, తినియనుమతివడసియుండెదృఢనిశ్చయుఁడై

వ॥ అంతనమ్మహీనాథుండు సుఖనిద్రంజెందియుండు నాసమయంబున.

గీ॥ వాసరాధీశ్వరుండుదావచ్చునపుడు
జనులకెఱిఁగించువాద్యనిస్వనములనఁగ
జారచోరులగుండియల్ ఝల్లుమనగ
గొక్కొరోకోయటంచును గోళ్లుగూసె.

సీ॥ పద్మాకరంబులబద్మముల్ వికసించె కమనీయతరహల్లకములు మోడ్చె
బరిమళాంగితశీతపవమానములు వీచె జక్కులకలకలార్భటులు మించె
జక్రవాకములకు సౌఖ్యంబు సేకూరె వితతకాపోత హుంకృతులు మించె
దధిమథనప్రణాదంబులు వీతెంచె, వత్సంబులంభారవముల నెనగె

ముదితభూపాలగౌళాది విదితరాగ
గీతములు మ్రోసె దేవతాగేహములను
వేదపారరవంబులు వెలయుచుండె
లాలితంబైన ప్రత్యూష వేళయందు,

సీ॥ యజనవాభిరతులు త్రేతాగ్నులు ప్రణయింప మునివరేణ్యులు సాగి మ్రొ
క్కుచుండ। అధ్వన్యజనులు దేశాంతరంబులకేగ హాలికులు కేదారముల
కుజనగ। ఘూకబృందంబులు కోటరంబులు చేర జక్రవాకములకుత్సవము
దనర। బుష్పజాతులు పరిస్ఫుటములై వికసింప సకలజీవులు సంతసమున బొ
దల। హరిహర బ్రహ్మమయుడు పామాదినుతుడు। హల్లకారాతిపద్మినీ
వల్లభుండు। దేవవంద్యుండు భువనప్రదీపకుండు। భానుడుదయించె బూ
ర్వదిగ్భాగమునను.

వ॥ ఇంత నిషధ భూమండలాఖండలుండయిన చంద్రాంగద నృ
పాలుండు బ్రాహ్మీముహూర్తమున నిద్రమేల్కాంచి మనమున శంబరమే
శ్వరధ్యానంబొనర్చుచు ననంతరంబున గాల్యకరణీయంబులు నిర్వర్తించి వి
ప్రసంఘములకు బహువిధములగు దానములాచరించి తదీయాశీర్వాదం
బులు గైకొని గురువందనములాచరించి తదనుమతి వడసి దివ్యాంబరాభరణా
ద్యలంకృత శరీరుడును దక్షకదత్తతురంగాధిరూఢుండై వందిమాగధ స
వంబులాకర్ణింపుచు నిజసందర్శననిమిత్త సమాగత పౌరజానపదవర్గంబు
లొనెడ గలుగంజడియుచు కంచుకిజనంబులు బరాబరులు గావింపుచు ముం
దట నడువంజనుదెంచి మొగసాల హయావతరణంబు సేసి సభాస్థలమున
కుంజని యచ్చట సింహాసనాసీనుండై సమస్తప్రధాన సామంత, దండనా

ధుక కవిగాయక విద్వజ్జన హిత పురోహిత బాంధవ ప్రకృతిజనములు బఁ జేష్టించి కొలువం బేరోలగమునునుండి యారాత్రి ఋషభయోగీంద్రుం డానతిచ్చిన వృత్తాంతంబంతయు సవిస్తరంబుగా వారలకెఱింగించి తద నుమతంబున నారాజనందనుండో డ్డెచ్చి రనుచితజ్ఞులయిన ప్రధానులంబి లువంబంచి,

చంద్రాంగదమహారాజు భద్రాయువున

శుభలేఖవ్రాసి పిలిపించుట.

సీ॥ శ్రీమత్సదాశివశ్రీపాదరాజీవ మధుపాయమానసన్మానసుండు
తపకనాగేంద్రదత్తఖడ్గతురంగ భూషణాంబరజాతతోషణుండు
చంద్రాంగదుండురాజన్యచూడామణిశ్రీయుతుండై నభద్రాయువునకు
నాశీర్వదించివృత్తాంతంబువ్రాయించి పంపినలిఖితమేర్పడగవినుము
నీకుకూర్మివెలయనాపేర్మిసుతనితు। వైభవమునసీవువైశ్యపతియు
బ్రాహ్మణోత్తములనుభవదీయజననియు।నరుగుదెంచివెండ్లియాడవలయు,

చ॥ అనిలిఖియించిపంపిన దదాజ్ఞశిరంబునదాల్చినత్వరం
బునజనిమంత్రిసత్తములు పొల్పుగవైశ్యపురంబుజొచ్చినా
మ్మనములుపల్లవింప ననమానబలోజ్జ్వలవజ్రబాహునం
దనుగనిమ్రొక్కిభద్ర లిఖితంబులొసంగుచుబల్కిరొక్కటన్.

మ॥ ఆలస్యంబిక్కజేయుగావలదు కల్యాణంబుసంధిల్లెను
ద్వేలప్రాభవదుర్యుడై ననిషధోర్వీనాయకుండాత్మలో
బాలారత్నమునీకునిత్తునని సంభావించిమమ్మంపినన్
పాలిన్వచ్చితిమీత్తఱిన్వేడలు మత్ప్యానందభావంబునన్,

క॥ ఖ్యాతిగనీవిపుడుభవ। న్మాతయుబద్మాకరుండుపాటియొందదీయ
ఖ్యాతిశ్చకళత్రసుపుత్రస। మేతముగాదలిరరందు మిత్రయుతముగాన్.

భద్రాయువువివాహార్థమైనిషధపురమునకువచ్చుట.

సీ॥ అనివిన్నవించినయాప్రధానులపల్కులాలించిభద్రాయువప్రభుడు వేడ్క
గనకభూషణవస్త్రగంధానులేపన సరసాన్నములవారిసత్కరించె
నంతబద్మాకరుండధికహర్షంబున నారాజనందనునభినుతించి
మంగళస్నానంబుసంగతిగావించి దివ్యభూషణదీప్త దేహుఁజేసి
రథికుగానొనరించి తూర్యములుమ్రోయ
జననితోఁగూడ నతనిదోడ్కొనుచువచ్చె
నాత్మసతియునుబుత్రుతో నరుగుదేర
నిఖిలభూసురయుక్తుడై నిషధపురికి.

వ॥ ఇవ్విధమునవనిషధపురముప్రవేశించిన దశార్ణరాజనందనుని
దుర్గాని చంద్రాంగదుండు సకలవస్తుపరిపూర్ణంబయినయొక్క
నివేశనంబున విడియించితత్పురంబతిసుందరముగానలంకారముగావించిన
నదియునునేకతోరణమాలికాలంకృతంబునుకర్పూరగంధసార మృగమద
మిశ్రితసలిలసంసిక్తవిపణీ మార్గంబును బహువిధ రంగవల్లీ విచిత్రిత ప్రతి
గృహాంగణ ప్రదేశంబును భేరీమృదంగ ఢక్కా వేణువీణా దివ్యఘోషణం
బును దేశాంతరాగత చతుర్విధ వర్ణాశ్రమ జనసంకులంబునై యుండెనం
త నప్పౌరులుప్రమోదాయుదాత్తచిత్తులై యారాజనందనుంగాంచి.

క॥ మనకీర్తిమాలినికిని, మనుజేంద్రసుతుండు తగునుమతియునితనికి
న్[illegible]జకన్యదగునని మనమునహర్షించిరప్పుడుమమతదలిర్పన్.

భద్రాయువునకు వివాహంబొనర్చుట,

సీ॥ అంతజంద్రాంగదుండత్యంతరమ్యమౌనదనమూర్తిపట్టియుద్వాహమునకు
గాశ్మీరకాంభోజకర్ణాటదాశార్ణ మగధమాళవవత్సవృష్ణిద్రపతుల
కేకయగాంధారకేరళనేపాళ గౌళచోళాదిభూపాలకులను
భూసురశ్రేష్ఠులభువిలోనిజనములనతిమైత్రిరప్పించియాదరించి

వారియనుమతివడసి దైవజ్ఞకథిత
శుభముహూర్తంబునందు విస్ఫురణమెఱయ
గన్యకాదాన మొనరించె గౌరవమున,
శ్రీయుతుండై వెలుంగు భద్రాయువునకు.
వ॥ ఆసమయంబున.

క॥ సురవరులుపుష్పవర్షము, గురిసిరిదివి మొనసెదూర్యఘోషణములుకి
న్నరులాడిరియపుడువధూ, వరులకరగ్రహణవేళవైభవమెసగన్,
గీ॥ సర్వమంగళకరుణచే సంతతంబు,
జగతిదీర్ఘసుమంగళివగుమటంచు
గట్టిమంగళసూత్రంబు గళమునందు
నాథభూరత్నమునకు భద్రాయువపుడు.

క॥ లలితములగుముత్తియములు, నలరులుదోయిళ్లనునించియన్యోన్యముగా
దలంబ్రాలుబోసిరప్పుడుచెలువయుజెలువుండుహృష్టచిత్తతవెలయన్.
క॥ శంకరుకారుణ్యంబున. సంకటములణంగభూమిచక్రంబునిరా
తంకమతినేలుమనివతి, కంకణమునుగట్టెప్రియునికరపద్మమునన్.

గీ॥ అఖిలసామ్రాజ్యభోగంబు లనుభవించి,
యుర్వివంశాభివృద్ధిగా నుండుమనుచు
కీర్తిమాలినికరమున గీర్తి వెలయ,
గంకణముకట్టెరాజశశాంకుడపుడు.

మ॥ కనకాదుంబరభద్రపీఠగతులై కల్యాణవేదిస్థలి
న్మనముప్పొంగహుతాశనున్నిలిపి నేమంబొప్పనాజ్యాహుతు
ల్దనరన్వేల్చివసిష్ఠమౌనివతి సందర్శించిరాదంపతు
ల్వనితల్పాటలుపాడుచుండవిల సద్వాద్యధ్వనుల్మ్రోయగన్.
క॥ మేదురకుశపుష్పాక్షత, వేదస్వనములవివాహ వేదికయొప్పన్
పాదరణకృతాహుతులను, నాడటవహ్నియాప్రదక్షిణార్చుల వెలిగెన్

వ॥ తదనంతరంబున.

క॥ నవ్వులుసల్లాపంబులు, నివ్వటిలఁగ బంధుమిత్రనివహంబులతోఁ
బువ్వంబులుభుజియించిరి దివ్వెలునలుదిక్కులందు దేజము లెసఁగన్.

గీ॥ సౌరబలియునునాందీవిసర్జనంబు, కంకణోద్వాసనంబుపర్యంకవిధియు
నాదిగాగల్గునరవివాహావశేష. కార్యములుదీర్చిరమ్మహోదార్యపరులు.

సీ॥ పర్శినారాజకన్యకఁ బెండ్లియాడి, శ్రీయుతాకారుఁడైన భద్రాయువొప్పె
ధన్యయగు దేవసేననుఁ దగవరించి, మానితుఁడైచెలంగు సేనానికరణి.

వ॥ ఇవ్విధంబున బరమోత్సాహంబున దినచతుష్టయంబుగడపిసకలదేశాధీశ్వరులంబిలుపించివారల ననేక మణిభూషణాంబరాది సత్కారంబులంబూజింపుచున్న చంద్రాంగదుం గనుంగొని వజ్రబాహుండిట్లనియె.

మ॥ అనఘా యీనరనాథసూనుఁడు మదీయప్రాణసంరక్షణం
బొనరించెన్మనుమద్వివత్సజన పాలోద్రేకమున్నాత్మపై
ఘనువంశంబునఁదల్లిదండ్రులను విఖ్యాతంబుగాఁదెల్పుమీ
వనఁజంద్రాంగదభూవిభుండుదరహాసాస్యుండునైయిట్లనెన్

చంద్రాంగదమహారాజు వజ్రబాహునకుభద్రాయువుమాతుల
వృత్తాంతం బెఱింగించి మరల నొప్పగించుట.

వ॥ నరేంద్రా వినుమితండు భవన్నందనుండు శైశవమునవిషవ్రణరోగపీడితుండయియుండి విషవ్రణబాధాక్రాంతయగు తల్లియుం దానును దదీయక్లేశము సహింప నోపకయున్న నీచేత బరిత్యక్తులగుచుమహారణ్యంబునంబడిపోవుచుఁ దెరువెఱుంగక పరిభ్రమింపుచునొక్కయెడ బూర్వజన్మకృతపుణ్యవిశేషమున నొక్కవైశ్యపురంబుగని యచ్చటనావైశ్యనాథునిచేత సురక్షితులైయుండు నంత గతిపయదినములకు నబ్బాలకుండుమృతుండయిన నప్పటికి దయివయోగంబున ఋషభుండను శివయోగీంద్రుండు విచ్చేసి యబ్బాలకుంగాంచి దయార్ద్రభావంబున గ్రమ్మఱసంజీవితుంజేసి యమ్మాతృకుమారులదేహంబులు దివ్యంబులగునట్లుగా ననుగ్రహించిచని కొంతకాలమునకు నయ్యోగీంద్రసార్వభౌముండు మరలంజనుదెంచి య

త్కుమారు బహుశ్రుతులంగావించి యనంతరమున శైవవర్మంబుపదే
శించినసకలశత్రుభీకరములయిన ఖడ్గశంఖములొసంగి వెండియుభస్మలేపనం
బున ద్వాదశసహస్రనాగబలమ్మునుం గలుగునట్లుకటాక్షించిచనిన గొన్ని
దినములకు భవదీయరాష్ట్రక్షోభ వృత్తాంతము విని యచ్చటికిఁజని య
మ్మాగధులనందఱం బరాజితులంగావించి మిమ్మందఱనుద్ధరించిన మహా
నుభావుండిప్పుడుప శ్రేష్ఠునకు మహాత్ముఁడయినయాఋషభయోగీంద్రుశాస
నమున మదీయపుత్రికనొసంగిపాణిగ్రహణము గావించితి నీవిప్పుడిక్కుమా
రు మాతృసహితముగాదోడ్కొని నిజనగరమునకుంజనుము నీవు శ్రేయో
వర్ధనుండవై సుఖములనుభవింపంగలవని తనజామాతృవాఙ్మ్యాలమునన
విస్తరముగా దెలియంజెప్పి యాక్షణమున.

మ॥ కుముదాపప్రతిమాస్యగుందరదనం గుంభీంద్రకుంభస్తనిం
సుమనోగంధవిరాజమానచికురం సూక్ష్మావలగ్నం శర
త్కమలాక్షిన్మణిభూషణాంబరయుతం దాశార్ణభూభృత్సుతిం
సుమతిం బ్రేమనుబిల్వఁబంచెనిషధక్షోణీశుడచ్చోటికిన్.

గీ॥ మేఘనిర్గతమైన క్రొమ్మించనంగ। శంబరారాతియాజ్ఞవశరమనంగ
దేవలోకాగతాప్సరస్త్రీయనంగ। వారిరుహగంధియచటికిచ్చినిల్చె.

వ॥ ఇట్లు చనుదెంచిన.

క॥ మాతృలుక్షత్రియగోత్రజ। పితృలుశివభక్తులైనవీరిరువురుభ్రా
ఖాత్రీశజవత్పుత్రక। శత్రువులనిచూపిచెప్పలలితమృదూక్తిన్.

సీ॥ ఆవార్తయాలించియావజ్రబాహుండుమహితవిస్మయరసమగ్నుఁడగుచు
దానుజేసినదుష్కృతములెల్లదలపోసి తనుదాననిందించికొనుచుమఱియు
బహుతరానందభారవశ్యమునొంది పులకీకృతాంగవిస్ఫురితుడగుచు
నయ్యాత్మజునిప్రేమమలరకౌగిటజేర్చి కరుణతోదనపత్నిఁగారవించె
నంతనిషధేంద్రపూజితుండై యతండు
భార్యయునుతానుశృంగారభరితులగుచు
గొడుకుగోడలినప్పుడుదోడ్కొనుచువచ్చి

రగణితవిలాసముననాత్మ నగరమునకు.

క॥ హృదాద్రిజీవస్థాపిత, రుద్రునిమహిళాసమేతురుచిరాకారున్
భద్రాద్రిచారునృపనుతు, భద్రాద్రియువుఁ గాంచిరపుడు పౌరులు ప్రీతిన్.

సీ॥ ఈవిక్రమార్కుఁడే యెలనాగమాగధ బలవితానంబులభంగపఱిచె
నీయశస్కాముఁడే హేమాంగిమనుతనజనకు నిబంధముక్తునిగఁ జేసె
నీపుణ్యపురుషుఁడే యింతియస్మద్ధన పశుధాన్యములఁ గృపాపరతనొసఁగె
నీశుభాచారుఁడే యేణాక్షిరూప భాగ్యగురుకటాక్షము గాంచి కుశలుఁడయ్యె
నితనితలిదండ్రులు దలంప నెంతపుణ్యు, లేమితపమాచరించెనో యితనిసాధ్వి
యనుచు నతులెల్ల సౌధాగ్రవీధినుండి, పరఁగఁ జూచిరి కన్నులపండువుగను

మ॥ శివనామస్మరణంబులో ద్విజకులాశీర్వాదనాదంబులోఁ
గని వైతాళికమాగధస్తుతులతో గాణిక్యగానంబులోఁ
బ్రవిభాస్వత్కరదీపికల్ వెలుఁగఁగా దూర్యధ్వానముల్ మ్రోయఁగా
భవనప్రాంగణసీమయందు నిలిచెన్ భార్యాసమేతంబుగన్.

క॥ భాసురగీతములెసఁగఁగ, భూసురకామినులు లాజపుష్పాక్షతముల్
సేసలు చల్లుచు రాఁగా, రాసుతుఁడును రాజమందిరముఁ జొచ్చెఁ దగన్.

వ॥ ఇట్లు నిజశుద్ధాంతంబుఁ బ్రవేశించి యనంతరంబున గృహదేవతా ప్రార్థనంబును బ్రాహ్మణ సమారాధనంబులును దేవతాగృహ మహోత్సవంబులును గావించి సుహృద్బాంధవ జనసమేతముగా మధురాహారములు భుజియించి రేయిసమయంబున.

మ॥ కమలానందనరూపసుందరుఁడు రాకాచంద్రబింబాస్యవి
భ్రముఁడున్ భానుసమానతేజుఁడగు నాభద్రాద్రియువంతన్నిజ
ప్రమదారత్నముఁ గీరవాణి నిజరాజాతంబుచేపట్టి తా
సుముహూర్తంబునఁ గేళికాభవనముం జొత్తెంచె లీలాగతిన్.

మ॥ కలితాదర్శనతాళవృంతకలశీ కాశ్మీరకస్తూరికా
ఫలపుష్పాక్షతగంధయుక్తముగు పూబాన్పుందు గరాచ్ఛందిర
త్నలఘుప్రాబవులవ్వధూవరులు సౌహార్ద్రంబు సంధిల్లఁగా
గలకంఠీమణులు రాగంబులును శృంగారంబులుం జేయఁగన్.

వ॥ తదనంతరంబున.

క॥ శిక్షితసాత్రవుఁడు విభూ, పాక్షునకర్పితముగాగ ఫలముతోడన్
దక్షిణలు వీటికారులు, దక్షుండై యొసఁగె విప్రదంపతులలరన్.

క॥ గౌరీసమర్పణంబుగ। హారిద్రపటీరకుంకుమాంజనములన
సత్కారములొనర్చె సతులకు। గౌరవమున నిషధరాజకన్యక వేడ్కన్,

క॥ కాశికపై భవమునబర। మేశుని కృపగల్గి ధాత్రి యేలుదువనుచుం
దాశార్ణధరాధీశుల। కాశీర్వాదములొనర్చి రా ద్విజవర్యుల్.

క॥ మంగళములు పలుకుచు బు। ణ్యాంగనలు సుఖమనోహరాలాపముల
న్నంగళహారతులొసగిరి। సంగీతకలాపంబులెసగ సతికిం పతికిన్,

గీ॥ అంతగొంత ప్రౌఢహర్షంబుతోనుండి। సకలజనులు వేడ్కసంఘటిల్ల
భద్రముగ గవాటముదలు। ముద్రించిచనిరి వారి వారి సదనములకు.

మ॥ స్మరసౌందర్యవిలాసుడంత నిషధక్ష్మాపాలకన్యామణిం
బరమప్రేమభవాప్తిగాగిటను సంభావించి కేళించి ని
ర్భరనీవిన్ సడలించి కంతకుచ నేత్రద్వంద్వ వక్త్రాదిభా
సురదేశంబుల జుంబనంబులొసగెన్ నానాస్త్రశాస్త్రజ్ఞతన్.

క॥ కమలమరందాస్వాద। భ్రమరముగతి నామృగాక్షి భవ్యవయోవి
భ్రమమెల్ల గొల్లలాడెను। సమరతుల న్నృపాలసుతుడు చతురత మెఱయన్.

గీ॥ పన్నగంబాడ నత్ప్రలేప క్ష్మాపీఠ। చంద్రమండలమున జలపాతవెదవ
గగనమల్లాడ కోయిలముల్గఱలనప్పు। డుపరతియొనర్చె మరలనయ్యుత్పలాక్షి.

వ॥ ఇవ్విధంబున నన్నవోఢదంపతుల నంగసకగరమునకుం జొచ్చి
షుజా బంధన నఖక్షత దంతక్షతాదికంబులను గాఢాముకుతుక్కుటకుంజరకు
రంగనాది మార్జాలాదిబంధవిశేషంబునం బ్రవర్తింపునుండ నానురలం
బు ప్రభూత పులకోద్గమంబును బ్రవర్ధిత ప్రేమానురాగంబును బరిస్రస్త
ధమ్మిల్లబంధంబును బ్రభగ్నపత్రభంగంబును బ్రగళితఘర్మబిందుసలిలంబు
ను బ్రసారితకామసలిలంబులునైయున్న సమయంబున నతిసాంద్రతుషార సౌధ
జాలరంధ్రనవాగత శీతలపవనంబుల నాప్యాయనంబునొంది తత్సావప
శ్యంబున సుఖసుప్తిజెందియున్నంత బ్రభాతసమయంబునందు బ్రబోధనా
ర్థంబుగా వందిమాగధవైతాళికాది జనంబులుజనుదెంచి యనేకవిధంబు
లం బ్రశంసింపుచు నిట్లని స్తుతియించిరి.

మ॥ జయమార్తాండకులాబ్ధిశీతకర దానాధ్యక్షమానోజ్జ్వలకా
జయహేమాద్రిసమానధైర్యవిలస త్సామ్రాజ్యధౌరేయకా
జయభూనాయక సార్వభౌమవినుత క్ష్మాపాలసంహారకా
జయశక్రాయురధీశధీనుతమహాశౌర్యప్రభావోజ్జ్వలా.

సీ॥ సంక్రందనుండునీ మాత్రిజ్యములొసంగు: వైశ్వానరుండు పావనుని జేయు
దండధారుఁడు నీకు దండనీతియొసంగు నసురుండు శత్రుజయంబొసంగు
వరుణుండు నిర్మలస్వాంతుని గావించుఁ బవనుండు నీకు దోర్బలమొసంగు
ధననాయకుఁడు మహాధనవంతుఁ గాఁ జేయు నీశానదేవుఁ డభీష్టమొసగు
బ్రహ్మవిష్ణుముఖామరప్రకరములును, సంయమీంద్రులు భాస్కరశశధరులు
ను, నెమ్మనమ్మారసినిను రక్షింపుచుందు, మిహిరసమతేజ నిద్దురమేలుకొనుము

క॥ భవదీయజనకు ననుమతి, నవనీభారము వహింపనభిషిక్తుఁడవై
యువరాజ్యమేలవలయును, బ్రవిమలామతి నేలుకొనుము పార్థివతనయా.

గీ॥ అబ్జబాంధవుఁడు దయాద్రియందుఁ దోఁచె, నిదురమేల్కాంచి పశుపతిపద
యుగంబు, నాత్మ భావించి యాహ్నికంబాచరించి, సకలభూపాలజనగే
యసౌమతేమా

వ॥ అనికుఱియూ బహుప్రకారంబుల బ్రశంసింపుచున్న వైతాళిక జనస్తోత్రపఠనారవంబులవలనను మతంగజఘటాఘీంకారంబులవలనను భేరీమృదంగాదివాద్యఘోషంబులవలనను నన్నరేంద్రనందనుండు మేల్కాంచి మానంబున నొక్కింతదడవు దనమనంబున పరమేశ్వరధ్యానం బొనరించి తదనంతరంబునఁ గాల్యకరణీయంబులాచరించి పితృమాతృప్రముఖగురుజనంబుల భూసురులకుం బ్రణామంబులుగావించి తదాశీర్వాదంబులు గైకొనుచు బరమాహ్లాదంబునఁ బషరిస్మధ్యంబునకు వచ్చి యచ్చటసమస్త ప్రధానమిత్రబాంధవవిద్వజ్జన పరివేష్టితుండయియున్న తమతండ్రి సన్నిధానంబున రాజంబు మెఱయు నవాసనంబున గూర్చుండి తత్సమయోచితంబులగు రాజకార్యంబులు నిర్వర్తింపుచు సకల ప్రకృతిజనంబులకు సంతోషంబొనరింపుచు బాంధవజనంబులతో మైత్రి నెఱపుచు దీనానాథజనంబులకు వలసిన పుష్కలంబులొసంగుచు నతిథిసత్కారంబులాచరింపుచు యథేష్టభోగంబులనుభవింపుచు నిజకళత్రసమేతుండుగా బరమానందంబుల సుఖియుండెనంత

శా॥ ఆలోనొక్కదినంబునందు మగధక్ష్మాధీశు కారాగృహ
వ్యాలీఢత్వము మాన్పి తెచ్చి మధుర వ్యాహారపూర్వంబుగా
నీలగ్రీవపదాబ్జసాక్షికముగా నిర్భీతుఁ గావించి భూ
పాలుం గారములిచ్చి పంపెనతి సౌహార్దంబునం దిల్లగన్.

గీ॥ ఇవ్విధంబున యువరాజ్యమేలుచుండి, యొక్కదినమున గారుణ్యమూర్తి
ల్లి వైశ్యనాథు సభిలపించి వరవిభూష, ణాంబరంబులొసంగి భద్రియాశ వపుడు.

క॥ పద్మాకరుబహుమణిధన, పద్మాకరుమేగుధీరుబాంధవపటలీ
పద్మాకరహంసోదయు, బద్మాకరభవనుగాంచి పలికెనుమైత్రిన్.

ఉ॥ సన్నగరాజహారునిశ్చపాతిశయంబున జేసియుమ్మునా
పన్నులనుద్ధరించితివి ప్రత్యుపకారము సేయునోపనా
మన్ననయాదరించి నిజమందిరసీమకుబొమ్మటంచువి
ద్వన్నుతగీతి కంపెనటు వైశ్యపతిం బహుమాన మొప్పగన్.

వ॥ అంత నావైశ్యనాథుండైన పద్మాకరుండు భద్రాయువుచేతం గృహీతసత్కారుండై నిజకుటుంబ సమేతముగా దదీయ జననీ జనకులచేత ననుజ్ఞాతుండై భద్రాయువుం బ్రశంసింపుచు ఋషభ యోగీంద్రుని మహామహిమంబు లెన్నుచు గతిపయప్రయాణముల పురంబు బ్రవేశించి యాత్మమందిరమున సుఖంబుండె నంత.

చ॥ జనకునియాజ్ఞ దద్విశయుత శమునద్దురు సేవచేయుచున్
ఘనతర ధైర్యశౌర్యములు గల్గిసమస్త విపక్షమండలి
దునుముచు ధర్మమార్గమున దోర్బలవిక్రమశాలి రాజనం
దనుడు నిజాప్తమంత్రిసహితంబుగ నుండెను విశ్వచారుడై.

క॥ పదియారువత్సరములకు, బదపడి నిజపురము జేరి భద్రాయువు తా
బదిరెండువత్సరములకు, సదమలమతి నుండె దనదు జనకుని జెంగన్.

— * భద్రాయువునకు పట్టముగట్టుట. * —

ఉ॥ శ్రీయుత దివ్యలక్షణుడు శిష్టజనావనశీలుడంబికా
నాయకపాదపద్మభజ నారతుడుజ్జ్వలతేజుడైన భ
ద్రాయువు గాంచి భూభర ధురంధరు జేయగ నిచ్చగించిన
త్యాయత కీర్తిశాలియగు తజ్జనకుండు మహాముదంబునన్.

వ. ఇవ్విధంబున వజ్రబాహుండు నిజనందనుండైన భద్రాయువునకు దాశార్ణమహీమండలసామ్రాజ్యధురంధరత్వంబునకు నభిషేకంబు సేయందలంచి పురంబతి మనోహరంబుగా నలంకారంబు గావింపందగు వారల నియోగించి కోసల కేకయ గాంధార కాశ్మీర విదర్భ శూరసేన మద్ర మగధ మాళవ మత్స్య పాంచాలాది మహీపతులగు నిషధాధినాథుండైన చంద్రాంగద సమేతంబుగా రావించి క్రమ్మఱ వైశ్యపతియైన పద్మాకరునిం బిలపించి వారలయనుమ వడసి బంధుమిత్రామాత్యపురోహిత బ్రాహ్మణ విద్వజ్జన కవిగాయక ప్రధాన సామంత దండనాయక ప్రముఖ నిఖిలజనబృందం

బులు డెందముల నానందము నొందుచుండ జతుస్సముద్రోదకములును
గంగాదిమహాపుణ్యనదీతీర్థములును సంగ్రహించి భూసురేంద్రులవలన
గ్రహశాంతియు శుభస్నానములును గావించి దైవజ్ఞనిర్దిష్టశుభముహూ
ర్తమునం గీర్తిమాలినీ సమేతముగా నౌదుంబరభద్రపీఠమున గూర్చుం
డ నియోగించి యాగమోక్తప్రకారమున మహాభిషేకమంత్రములును గన్య
కాష్టకమును మఱియును బ్రహ్మక్షత్రియాది పౌరజానపద వర్గములును
సమస్త పరివారములును నభిషేకములొనరింపం జేసిన యనంతరంబ మూ
ర్ధాభిషిక్తుండైన యా రాజనందనుండు జాంబూనద పట్టబద్ధఫాల భాగుం
డును దివ్యదుకూలాంబరధారణుండును మృగమదఘనసారగంధసార విలేపిత
దేహుండును బహువిధపుష్పమాలికాలంకృతుండును హారకిరీటకుండల
కంకణాంగుళీయక నూపురాంగదగ్రైవేయాది సమస్తమణిఖచిత సౌవర్ణ
భూషణభూషితుండును నై త్రిలోకరాజ్యధురంధరుండగు మహేంద్రుండు
నుంబోలె భాసమానుండగుచు నవాక్షౌహిణీబలసమన్వితుండగు హైమర
థుంబలిపించి ధరియించిన గండపెండెరంబు డాకాలం బ్రకాశింప భేరీమృదం
గపటహనిస్సాణపణవగోముఖవేణువీణాప్రముఖ చతుర్విధ వాద్యరవములు
రోదసీకుహరాంతరాళము నిండి నలుదెసలం బిక్కటిల్ల భద్రగజాధిరూఢుండై
చంద్రమండలప్రతీకాశంబైన శ్వేతచ్ఛత్రము శోభిల్ల నిరుపార్శ్వంబుల విలా
సవతీజనములు వింజామరములు వీవ హయగజస్యందన భటసముత్తుంగము
లగు చతురంగములు పరివేష్టించి నడువం గరదీపికానవరత్నములు వెలుంగ
గంచుకిజనములును వేత్రహస్తులై సందడిజనముల జడియుచు దొలగింపుచు బరా
బరులుం గావింపుచుండ మహోద్దండ ధనకనకవస్తువాహనాద్యుపాయనపా
ణులై సామంతరాజసంఘమ్ము లెదుర్కొని ప్రణమిల్లుచుండ జయజయధ్వనులు జగన్మోహ
నాకారవిలాసవిభ్రమములు మెఱయ వారకాంతాబృందము లెడనెడ నిలిచి
మంజీరకింకిణీస్వనంబులు చెల్లరేగ మాళవవసంత సౌరాష్ట్ర ఘంటారవ భైరవ
పున్నాగ ముఖారి నీలాంబరీ ప్రముఖ రాగములు పాడుచుం దాళక్రియావధా
నంబులు దప్పకుండ కపిత్థకటకాముఖ సూచిముఖ శుకతుండ సర్పశీర్షార్ధ
చంద్రశిఖర భ్రమర పతాకాది హస్తములనభినయింపుచు దండలాస్యాదినృ
త్యావధానములు సలుపుచుండం బుణ్యాంగనామణులు సౌధాగ్రభాగము
లందుండి పుష్పజాలాక్షతములు సేసలుం జల్లుచు జూచుచుండ వందిమాగధ
బృందము లనేకప్రకారముల దాసార్ణదేశాధీశ్వరా భూపాల వంశ

సార్వభౌమా సుమతీగర్భపయోధిపారావార రాకాశశాంకా వజ్రబాహు మహారాజనందనా ఋషభయోగీంద్రకారుణ్యకటాక్షవీక్షణసమాలబ్ధఖడ్గ శంఖాదిదివ్యసాధనప్రకాశమానా ద్వాదశసహస్రవేదండబలసమన్వితదీర్ఘ భుజార్గళా సదాక్షౌహిణీబలపలాయనకారణ చండప్రచండపరాక్రమమగ ధరాజగర్వనిర్వాపణా భూలోకపురందరా కందర్పసుందరా ధైర్యవిజితమేరు మందరా జయావిజయీభవ యనిప్రశంసింపుచు కైవారములుసేయ వా హ్యాళివెడలి పరమోత్సవంబునఁ బురవీధులం బ్రదక్షిణముగా విచ్చేయుచు బ్రతిగృహాంగణప్రదేశనివాళిత నీరాజనంబులు గైకొనుచు సకలజనమనోరం జనముగాఁ గ్రమ్మఱ సభాస్థానమునకుం జనుదెంచి రత్నసింహాసనాసీనుం డై బ్రాహ్మణాశీర్వాదంబులు గైకొని వారలకు ననేక గోభూ హిరణ్యాది దానంబులాచరించి సకలబంధుసమేతంబుగా మృష్టాన్న పానములు భుజి యించి కతిపయదినములకు దేశాంతర సమాగతులయిన రాజులమణిభూష ణాంబర వాజివారణాది బహుమానంబుల సంతుష్టులంగావించి క్రమ్మఱ యథాస్థానములకుం బోవంబనిచి తదనంతరమునఁ గొన్నిదినములకుఁ జం ద్రాంగద పద్మాకరులం బ్రియపూర్వకముగా వందనాలింగనాది సత్కా రములఁబూజించి వారివారి పురములకుం బోవునట్లుగా ననుజ్ఞయొసంగి యంతదేవీసహితముగాఁ బరమానందమున రాజ్యపరిపాలనము జేయుచు న్న నిజకుమారుండయిన భద్రాయువుంగాంచి వజ్రబాహుండు పరమాహ్లా దంబున సుఖంబుననుండెనని చెప్పి సూతుండిట్లనియె.

సీ॥ అంతటమఱికొన్నిహాయనంబులకును వార్ధక్యదశజెందివజ్రబాహు
డాత్మవిజ్ఞానినైమహరుపదాబ్జంబులు మదిలోననిల్పినిర్మలమనీష
నిర్మాణమోహుండునిర్దుష్టచరితుండు షడ్వర్గరహితుండుసర్వసముడు
విజితేంద్రియుండునువిగతదోషుండునుశమదమాదికగుణోజ్జ్వలుడునగు
చు,నంతబత్నీసమేతుడై యావిభుండు। పావనములైనపుణ్యతపోవనముల।
ఘోరతపమాచరించియోగులనుతింప।ముక్తిదంబైనశివలోకమువసించె,

ఉ॥ న్యాయముదప్పకుండరఘు నందనరంతిదిలీపకార్తవీ
ర్యాయుతవిక్రమంబున నరాదులగెల్చి సమస్తధర్మము
ల్చేయుచుఁజంద్రశేఖర వశీకరణోచ్ఛమనోజ్ఞమొప్పబ
ద్రాయువురాజ్యమేలె ప్రమదంబుగభూమిజనుల్నుతింపగన్.

క॥ ద్విజబాహుజవిట్శూద్రులు। నిజవర్ణాచారధర్మనిష్ఠాపరులై

వృజినరహితులైయుండఁగ। బ్రజలను పాలించెనపుడు భద్రాయు వోగిన్.

మ॥ పరరాష్ట్రంబులధారుణీపతులు కప్పంబుల్ సమర్పించి బం
ధురమైత్రిం దనుఁగొల్వఁగా సుజనసందోహంబు వర్థిల్లఁగా
నురగేంద్రద్విపహార్మ్యశైలములు భారోద్రేకములీడఁగా
ధరణీపాలనమాచరించె నసరదుద్యత్కీర్తిధౌరేయుఁడై.

వ॥ మఱియు నారాజపుంగవుండు శరణాగతులకు నభయంబులొసంగుచు వాపీకూపతటాకారామ నిర్మాణ వివాహోపనయన దేవతాగృహప్రతిష్ఠాగ్రహారాది సమస్తధర్మంబులాచరింపుచు నశ్వమేధాదిమహాధ్వరంబులొనరింపుచు స్వరాష్ట్రంబునకు నీతిబాధలు లేకుండునట్లుగా భూపపాలనంబు గావింపుచు నిజభార్యయైన కీర్తిమాలినితోడ సకల సామ్రాజ్య భోగంబులనుభవింపుచు బరమానందంబున నుండునంత.

వసంతఋతువర్ణనము.

క॥ విధుమథనసఖ్యకరమై। మధుకరశుకపికమయూరమధుకరరసవా
గ్బధిరీకృతదిక్తటమై। మధుమాసముదోఁచె ధరణిమండలమలరన్.

మ॥ చిగిరించెన్ సకలద్రుమంబులుదు బూచెన్మల్లికావ్రాతముల్
సెగలైతోఁచెను మాలతీతతికరాజీవాకరోద్యానము
ల్మిగులన్ హర్షముదోపఁబుష్పరసము ల్మెండయ్యెనిర్మేఘమై
గగనంబెంతయునొప్పె మాధవుఁడ భంగఖ్యాతిదోఁతెంచినన్.

భద్రాయువు భార్యతోఁగూడి వనవిహారంబునల్పుట.

సీ॥ అంతనా భద్రాయువతిమనోహరమైన యామధుమాసంబునందు వేడ్క
బల్లనమంజరిప్రసవాదిహృద్యంబు కుంజగుంజద్భృంగరంజితంబు
కుందవాసంతికాకుసుమసౌగంధ్యంబు కోరకితాశోకకురువకంబు
నవఫలభారావనమ్రరసాలంబు మాధవీమల్లికామంటపంబు
కీరసారీమయూరకోకిలముఖాళి। ముఖరితకలకలరావసముజ్జ్వలంబు
నైనరమ్యవనంబునకరిగియచట। సతియుఁ దానును వనకేళిసంచరించె,

వ॥ ఇట్లు వనవిహారంబు సేయుచు నన్నరేంద్రనందనుండు నిజకళత్రంబునకిట్లనియె.

మ॥ వనలక్ష్మింగనుగొంటె పంకజముఖీ వర్ణింపఁదాళీగురు
స్తనముల్ భాసురపల్లవాధరముకుందస్వచ్ఛదంతంబులున్
వనపక్షిస్వనభాషణంబులును శశ్వద్భృంగనేత్రంబులున్

ఘనవల్లికచముల్ ఫలాభరణముల్ గన్పట్టె కాంతాకృతిన్.

ఉ॥ ఓతరళాక్షి మాధవు సముద్యము మేమని చెప్పవచ్చు న
జ్జాతులు వంతవొండగవి జాతికజాతుల నెల్లనై భవో
పేతుల జేసె నాగులకు చేర్చిన చోగరిమంబు నేర్పుమం
దాతవుడత్యుదగ్రకరుడ ద్యోదదీయమహత్వసంపదన్.

సీ॥ చంచరీకనికాయఝుంకారరవముల ధరణీసురోక్తిమంత్రములుగాగ
శుకకోకిలమయూరనికరనాదంబులు సకలవాద్యితఘోషములుగాగ
మహితప్రసూనవన్మకరందబిందు బృందము హరిద్రోదకములుగాగ
బల్లవమంజరీవల్లికాప్రతతులు భాసిలు తోరణపంక్తిగాగ
దనరి మాధవవన దేవతావివాహ
భవనముల మాడ్కి శృంగారభావములర
గన్నులకు బండువై యొప్పె గాననములు
హర్షణమ్మిగులరో త్రజూడు మజ్జాయతాక్షి.

సీ॥ మంజులపల్లవమంజరీపుంజంబు గనుంగొన నేత్రరంజనము గాగ
శారికాకలకంఠకీరకోలాహలం బేప్రొద్దు వీనులకింపుగాగ
జంపకాదికగంధసంప్రాప్తియుత్రాంతి మిష్టమై ఘ్రాణసంతుష్టియొసగ
శైత్యమాధ్యానంతసౌరభ్యమిళితమై కనువలితను సౌఖ్యకారిగాగ
మేదురమరందఫలరసాస్వాదనంబు మెరసి జిహ్వాకసంప్రీతికరము గాగ
బరగి పంచేంద్రియాహ్లాదపరత దనరె నీవనంబుల జూడు మిందీవరాక్షి.

చ॥ తరువులు గోగణంబులు నదంబులు సత్పురుషుల్ధరిత్రిలో
నతయుపరోపకారపరులై జనియించిన వారు వీరిలో
దరువులు సారపుణ్యఫలదంబులు సర్వజనశ్రమచ్ఛిదా
కరములు నిత్యసౌఖ్యజనకంబులు గన్గొనుమంబుజాననా,

మ॥ ఘనకర్పూరపరాగసైకతములుం గస్తూరికామోదము
ల్ఘనదంతావళకుంభనిర్గళిత భాస్వన్మౌక్తికంబుల్ప్రట
ప్యనిశస్రస్తమరంబువర్షములు నీహారాంబుపూరంబులున్
గనుగొంటే మదహంసయానవిలస త్కాంతారమార్గంబులన్.

వ॥ అనియివ్విధంబున ప్రశంసింపుచు నుపవనలక్ష్మీసందర్శన కుతూహలుండయిన సపరివారుండు నిజకుటుంబినీ సహితముగా జని యమ్మహీనాథుండు కాంతారములం దిరుగుచు సహకార పనస కదళీ ఖర్జూర

ద్రాక్షాదిఫలములారగింపుచు వాసంతికోరకకుందకురంటకకరవీరాదికుసుమ
గుచ్ఛంబులు విదళింపుచు మధురఫలరసములుగ్రోలుచు మరందములాస్వా
దింపుచు కృతకశైలములెక్కుచు నికుంజగృహములం బ్రవేశింపుచు గిరిని
ర్ఝరములదోగుచు సరోవరముల గ్రుంకుచు దావసాశ్రమములుగనుంగొ
నుచు పుండరీకవేదండగండకభల్లూకవరాహాది భీషణమృగములఖండింపు
చు నిట్లనేకవిధములవనవిహారములు సలుపుచు నొక్కయెడ శీతలతరుచ్ఛా
యాతలమున విశ్రమించియున్నసమయమున.

కృతిమదంపతీకథనము.

గీ॥ ఓమహాబలరాజేంద్ర దయనుగుణాఢ్య। మమ్మురక్షింపు రక్షింపు సమ్మతముగ। వాడికోలలబెబ్బులి వచ్చెనచ్చె। నని చనాక్రందనమొనర్చె నాద్విజుండు.

చ॥ నరవరుఁడంత నెమ్మనము నందుగృపారసముప్పతిల్లఁగా
శరముశరాసనంబునను సంధిలఁజేసి నయంతలోపనో
హరహరమాత్మశూలధర హా శివశంకర యంచు నేడ్పుభూ
సురపతిబట్టి బెబ్బులియు సుస్థిరభీషణరోషమేర్పడన్.

క॥ అకటకట శార్దూలను పై। నెంతయు నిశితాస్త్రతతులనేకంబులుభూ
కాంతుడు కురిపినసది యా। వంతయు జలియింపదయ్యెన వివిధమునన్.

గీ॥ ఈవిధంబున నేయు నాభూసురేంద్రు। బాణములు లెక్కగొనక దోర్బలము
మెఱయ। విప్రునతిశీఘ్రకొనిపోయె విపినమునకు। నాక్షణంబున శార్దూ
లమద్భుతముగ.

మ॥ వికటవ్యాఘ్ర విషూచికాంగయగు సాధ్వింగాంచి హాకామినీ
వికచాబ్జేక్షణి విద్రుమాధరిల సద్వేదండకుంభస్తనీ
శుకసంభాషిణి మన్మనశ్శ్రీయక శ్రీ సోమాస్యయంచున్మహా
నకఘోరాక్షంబున భూసురుండు వగచె న్నానాప్రకారంబులన్.

సీ॥ అనివిలాపించుచునా రాజసీతచరచి రోలముననాబ్రాహ్మణుడిట్టులని యె
నీగురుండగు శివయోగి యెచ్చటికేగె శైవమార్గంబు నే తొలఁగజేసి యే
ద్వాదశసాహస్రివేదండబలమెద్ది ఖడ్గశంఖంబు లెక్కడవసించె
అస్త్రమంత్రార్థవిద్యాభ్యాసమేమాయె భవదీయశౌర్యమేభంగి నుడిగె
నిన్నియునుగల్గియుండియు వెదకిచూడ। వనమృగంబును జంపలేవైతివిపుడు
కానసీపౌరుషంబెల్ల గానవచ్చె। వజ్రబాహుకుమారనిర్వాహణదూరా.

క॥ భీతులనాతురలదీన। వాతిశయములనసనాథజనులవాత్సల్యమునన్

భీతింబోవనిమనుజుడు। భూతలమున నెంచిజూడ బూజ్యుండగునే,
గీ॥ ధనముసంగ్రహించి దానంబొనర్పని। గృహపతినికిబైతృవృత్తిమేలు
కాకయుండెనేని గరళాశనంబు మే। లగ్ని జొరుటయంతకన్న మేలు.
క॥ శరణాగతుబ్రోవనిభూ। వరుడధమాధముడువాడు వసుధాస్థలిపై
జిరజీవియగుటకన్నను। మరణంబొందుటయు మేలు మనుజాధీశా.
క॥ అనినిందించుచుశోకం। బునబొరలుచు లేచుచున్న భూసురనాథుం
గనుగొనియారాజేంద్రుడు। ధనమనమున నిట్టులనివితర్కించెదగన్.
ఉ॥ మిత్రసమానతేజులును మేరుధరాధరధీరులుంసుచా
రిత్రులునాత్మరక్షణుల రిందములుం గలుషౌఘమల్లికా
దాత్రులునైన మత్పితృపితామహులట్లననిమ్మహీసుర
క్షేత్రముబ్రోచిపుణ్యమున జెందరె యేనపకీర్తిజెందితిన్.
మత్తకోకిల॥ ఈమహీసురుడెంచిచూడ సహీనదివ్యతపోబలో
ద్ధామసాహసుడగ్నికల్పుడు దుగ్రతేజుడుగావునన్
ద్ధామసాకృతిమానినాత్మవికారి తానియాధి వహింపగా.
నీమహాత్మునివాంఛితార్థము లెవ్వియైననొసంగెదన్. అనినిశ్చయించి.
గీ॥ విప్రుజేరి మొగము వెలవెలబారద। చ్చరణపద్మములకుసాగిమ్రొక్కి
కేలుదోయినుదుటగీలించి యత్యంత। వినయమెసగ నిట్టులనియె విభుడు.
క॥ ఇదిరాజ్యమిదికళత్రం। బిదినాదేహము మహాత్మ యిన్నిటిలోనై
య్యదినీకిష్టముదానిన। పదపడి యేనిత్తుగొనుము బ్రహ్మకులీనా,
క॥ కరుణింపుము దుర్బలుడను। బరతంత్రుడ దలపక్షత్రబంధుడనుభా
సురకీర్తివిహీనుండను। మతినాయపరాధమిపుడు మన్నింపుతగన్.
క॥ అనిపలుకుచున్నభూవరు। గనుగొనియావిప్రుడనియె గాంతహీనుం
డనునపవాదము వీడగ। ధనసంభవతృప్తి నిమ్ము ధర్మస్థితిగన్.
చ॥ అనిననరేంద్రుకిట్లనియె నాద్విజసత్తము లోడమీరెఱుం
గనివరధర్మముల్గలవె కల్మషదూరభవాదృశుల్పరాం
గనలవరింతురే దురితకర్మముసక్తి జయించుటహా మే.
విశ్రుతతపోధురంధరుల విప్రకులోత్తము లెంచిచూడగన్.
చ॥ ధరణీతలంబునంగలరు దాతలనేకులు వారలెవ్వరుం
గరిహయరాజ్యవస్త్రమణికాంచనముల్నిజదేహమైనని
త్తురువిహితంబుగా మదికి దోచినిజాంగననిచ్చునట్టియు

న్నరవరులెందునుంగలరె నవ్యగుణోదయభాసురోత్తమా
క॥ వరభామానత్తులకిల, నరయఁగనిష్కృతులుగలవె యవనీస్థలిలో
సురపతిముసుపరవనితా, పరుఁడై యెట్లయ్యె దెలియఁ బలుకుమహాత్మా.
సీ. అనిపల్కుచున్న యయ్యవనీశువాక్యంబు లాలించి బ్రాహ్మణుండని యె
మరల। బ్రహ్మహత్యయు సురాపానంబు గురువధూ పరతయుఁగనకాపహర
ణము నెడి! యఖిలాఘములకుఁ బ్రాయశ్చిత్త మొనరించు పూని మదీయతపో
బలంబు। పారదారికవృత్తిపాపంబనఁగ నెంత నిమిషమాత్రంబున సమసిపోదె
గానమలుమాటలాడకె ఘనతమీఱ । నీసతీమణి నిపుడిమ్ము నిశ్చయముగ
నట్లుగాకున్న శరణార్థులైన వారిఁ। బోవ్రిత సేరనికలుషంబు పొందునిన్ను
వ॥ అని యివ్విధంబునఁ బరుషాక్షరంబులు గాఁ బలికిన బ్రాహ్మణు
ని భాషణంబు లాకర్ణించి పాపభయంబునకు వెఱచి యున్న రేంద్రుఁడున
మనంబున ధైర్యంబవలంబించి యిట్లని వితర్కించె.
గీ॥ పాపమెడలిపోవ బ్రాహ్మణోత్తమునకు। మద్వధూటికీర్తి మాలనొసగి
యపయశంబు దొలఁగ నగ్నిఁబ్రవేశింతు। ననుచు నిశ్చయించె నాక్షణంబ.
క॥ స్నానాదికవిహితాను। ష్ఠానంబులొనర్చి మానసమునందు గురు
ధ్యానము జేయుచు బహువిధ। దానములొనరించె నపుడు తద్దయు బ్రీతిన్.
అంత॥ శా॥ శౌర్యౌదార్యగుణార్ణవుండు వినుత క్ష్మాపాలనాగావళీ
వార్యత్వుండగు వజ్రబాహుతనయుండా రాజచంద్రుండుని
ర్ధార్యుండై విబుధుల్నుతింపజల ధారాపూర్వమానట్లుగా
భార్యాదానమొనర్చె నాద్విజునకున్ బద్ధానురాగంబునన్
గీ॥ అతులదానమిచ్చి యంతవైశ్వానరు। బ్రజ్వలింపఁజేసి పార్థివుండు
దానువినతుఁడై ప్రదక్షిణంబులొనర్చి। యందుజొరగబోవు నవసరమున.

భాద్రాయువునకు శ్రీసాంబమూర్తి ప్రత్యక్షంబగుట.

సీ॥ శ్రీపార్వతీపరిష్కృతశరీరముతోడ నవసుధాధవళవర్ణంబుతోడఁ
గుండలీకృతమహాకుండలీంద్రులతోడ ఢమరుత్రిశూలహస్తములతోడ
మందాకినీవినిర్మలకపర్దముతోడ రమ్యమౌ వ్యాఘ్రచర్మంబుతోడ
జంద్రపాండురవృషభేంద్రయానమ్ముతోడ గరవిరాజన్మృగాంకంబుతోడ
నారదాదులు సామగానములు చదువ
బ్రమథగణములు సేవింప భద్రయశుడు
సకలసురచక్రవర్తి శ్రీసాంబమూర్తి,

సౌమతేయునకపుడు సాక్షాత్కరించె.

వ॥ అయ్యవసరంబున.

చ॥ కురిసిరిపుష్పవృష్టిసురకోటులుమింటననేకభేరికా
మురజమృదంగవాద్యములు మ్రోసె. వియచ్చరవారమిని
సురుచిరలాస్యములు సెలఁగె సూర్యసహస్రసదగద్ధగ ప్రభ
ల్పరగెదిగంతరంబుల గృపాళుఁడు శంభుఁడు ద్రోచినంతటన్.

క॥ కద్రూభవభూషణుఁడజ, గద్రిపకుఁడై నహరుఁడుగరకంఠుఁడుని
ర్నిద్రానలాభిముఖుఁడగు, భద్రాయువుపాణితలము బట్టిమరల్చెన్.

వ॥ అయ్యవసరంబున నింద్రాది లోకపాలకులును నారదాది దేవర్షులును సనకసనందనాదిపురాణయోగీంద్రులును గపిలాదిసిద్ధులును చిత్రరథాదిగంధర్వులును బ్రహ్మాదిదేవతలును మాణిభద్రాదియక్షులును రంభాద్యప్సరోగణంబులును భృంగీశ్వర చండికేశ్వర నందికేశ్వరాది ప్రమథగణంబులును విఘ్నేశ్వర కుమార వీరభద్రాదిపుత్రవర్గమును జనుదెంచినయంతటం దత్సభామధ్యంబునం గూర్చున్న జగదీశ్వరుండైన యంబికారమణునకు నత్యంత హర్షాశ్రుమిళితనేత్రుండును పులకీకృతగాత్రుండునై యున్నరనాథుండు ధరణీతలంబున సాష్టాంగదండప్రమాణంబులాచరించి పాణిపంకజంబులు ముకుళించి వేదవేదాంతాభిప్రాయకథనంబులుగా నిట్లని స్తుతియించె.

దండకము. శ్రీశైలరాజకన్యకాన్యామనఃపద్మసంచార హంసాసురోత్తంస దక్షాధ్వరధ్వంస గంగాతరంగాంబురంగజ్జటాభార హాలాహలాహారకర్పూరగౌరా స్ఫటిద్ధారనీహార వాణీకరశ్చంద్ర చంద్రాతపస్వచ్ఛనత్కీర్తివిస్తారసద్భక్తమందారశర్వామహాదేవమృత్యుంజయానీలకంఠావిరూపాక్షకోట్యర్కసంకాశతేజాబిడపుజక్రిధానా మరస్తూయమానాంఘ్రిపంకేజగోరాడ్ధ్వజా వామదేవా శివా శంకరా కామసంహారకాలాంతకా వ్యాఘ్రచర్మాంబరా భూతిలిప్తాంగ మద్రిక్షమూలాధరా శక్తి శూలాసిఖట్వాంగహస్తాసమస్తారివిధ్వస్త లోకత్రయస్తావియత్కేశ. భూతేశ విశ్వేశ్వరా శాశ్వతైశ్వర్యసంధాయకా దేవదేవా జగద్రక్ష యుష్మత్ప్రభావంబు వర్ణింప బ్రహ్మాదులున్నేర రెంతవాఁడన్నినుం గొల్వ నోచంద్రకోటీర దేవా జగజ్జాలనిర్మాణసంరక్షణాలంబకేళీనిజృంభించివర్తించితు నెల్లప్పుడున్ మాలతీమాధవీమల్లికాకుంద మందార సౌగంధికాంభోజపున్నాగసేమంతికా ద్రోణపుష్పంబులర్పించి భక్తిం భవత్పూజ గావించి సేవించు మర్త్యాళికిన్ మందిరద్వారభూ

మిఙ్హయాందోళికా వారణస్యందనంబుల్ జగన్మోహనాకారలై చంద్రబింబాస్యలైయున్న కాంతామణుల్సంతతాఖండలాఖండసామ్రాజ్యముల్ చెందునంత్యంబునన్ముక్తిసిద్ధించిధాత్రీజలవ్యోమవాతాగ్నులుర్కసోమనూర్యాదిభాస్వద్గ్రహానీకముల్ దారలుర్జంగమస్థావరాత్మప్రపంచంబునున్నీవయైయుండువోభక్తమందారపూరంబునం ధారుణీస్యందనంబుర్జతుర్వేదఘోటంబులుంబద్మదత్తుయున్మేరుకోదండమున్విష్ణుకాండంబుశోభిల్లఘోరత్రిపురావాసదైతేయులందృంచిసంవర్తకాలానలాభీలమైనట్టిహాలాహలజ్వాలలన్ మ్రింగిశార్దూలదైత్యున్విదారించిలోకంబులంబ్రోచిరక్షించుదేవుండవీవెన్నగాదీనచింతామణీదైవచూడామణీ వేద వేదాంతవేద్యభవవ్యాధివైద్యశుకవ్యాసకౌండిన్యమాండవ్యశాండిల్యమైత్రేయకణ్వాదియోగీంద్రులెల్లప్పుడున్నిమ్ముహృత్పద్మమధ్యంబులన్నిల్పియష్టాంగయోగంబులధ్యానముల్చేసిదర్శింపగానొప్పుచున్నట్టిశ్రీదక్షిణామూర్తిసచ్చిదానందమూర్తీకృపామూర్తీ నేనెంతవాడన్నిమున్సన్నుతుల్ చేయ విజ్ఞానహీనుండనన్నుంగటాక్షించితప్పులుంసైచిమన్నించుమాపన్నరక్షావిచక్షాజగత్త్రాణదీక్షాలలాటాక్షకైలాసవాసా మహోల్లాస తాపత్రయత్రాసధ్వాంతమిత్రోద్యానచైతామిత్రబ్రహ్మస్వరూపాత్రిలోకప్రదీపానమస్తేనమస్తేనమః.

ఉ॥ నీనుతచేయనాతరమె నిర్మలబుద్ధివిహీనుడన్మహా
జ్ఞానుడఁ బ్రాకృతుండనప చారపరుండను దేవనీవవా
జ్మానసగోచరుండవన మానుడవాద్యుడనద్వయుండ వా
త్మానుగుణైకరూపుడవ నాదివతీంద్రియమూర్తి వెన్నగన్,

గీ॥ నిర్గుణుండవు నీవు నిష్కారణుండవు। నిర్వికల్పమతివినిర్మలుడవు
నిగమగోచరుడవు నిశ్శంసయుండవు। నిన్నుదెలియదరమె నీటలన్నేత్రా.

వ॥ దేవానీవుప్రధానపురుషుండవుసచ్చిదానందవిగ్రహుండవుస్వయంప్రకాశుండవు జగత్కారణుండవు జగదంతరాత్మవు ఆదిమధ్యాంతరహితుండవు సత్యజ్ఞానమయుండవు సర్వజ్ఞుండవువిశ్వస్వరూపకుండవు విద్వత్తమోహుండవు క్షేత్రజ్ఞుండవు సర్వసాక్షివి నిర్వికల్పుండవు నిరంజనుండవుసదాశివుండవునైననిమ్మెట్లింగివర్ణింపనతిమూఢహృదయుండనగునాకు శక్యంబగునేయట్లుగావున నాకుందోచినచందంబునంబ్రార్థించి ప్రణామంబులాచరించెద విపన్నుండనైన నన్నురక్షింపుమని మఱియుసిట్లనియె.

క॥ శాశ్వతమాపపరాత్పర। విశ్వేశ్వరనీలకంఠ విషమేక్షణవా

గీశ్వరనుతపదయుగళా। పశ్వధిపతి దేవనీకు బ్రణుతియొనర్తున్.

క॥ అనినుతియించినరాజుం। గనుగొనిశంభుండుపలికెఁ గారుణ్యమునం
జనవల్లభ నీసన్నుతి। కినిమెచ్చితినీవుపుణ్యకీర్తివిధరణిన్.

చ॥ తలఁపఁగనేనుభూసురుఁడ దత్సతిపార్వతివట్టిమాయచె
బ్బులిభవదీయమానసము పొందికనేర్పడఁజూడనీదుతో
య్యలినటువేఁడితిన్ గవినయత్వముధైర్యముచిత్రమయ్యెనీ
వలచినకోర్కులిత్తునని వార్యబలోజ్జ్వలవేఁడుమిచ్చెదన్.

క॥ అనియానతిచ్చిశివుం, గనిభూవరుఁడిట్టులనియె గౌరీశ్వరమ
ద్వనితయగుకీర్తిమాలిని,కినినాకునుముక్తియొసఁగుఁ గృపతోననిన్,

మ॥ సదయుండై పరమేశ్వరుండనియె రాజ్యశ్రీశముల్లాసినై
పదివేలేండ్లుధరిత్రినుండుముభవద్భార్యాసమేతుండవై
తుదసాయుజ్యమునితుమీకనుచరుద్రుండన్నహర్షంబున.
న్మదినుప్పొంగుచుభూవిభుండనియెశంభద్భక్తిపూర్వంబుగన్.

క॥ వరమడిగెనుభద్రాయువు సరసతమజ్జనకునకు మజ్జననికిపద్మా
కరునకుదత్పత్నికిఁద। ద్వరనుతునకుముక్తియొసఁగ వలయునటంచున్.

గీ॥ కీర్తిమాలిని శ్రీసాంబ మూర్తిఁజూచి,
యనిరొమాతండ్రివైనచంద్రాగండునకు
మఱియుమాతల్లివైనసీమంతిని
నలఘుకైవల్యమొసఁగుమో యభవయనుచు. ఇట్లువేడిన.

శా॥ అంతన్ శంకరుఁడావధూవరులవాక్యంబుల్సమర్థించియ
త్యంతప్రేమఁదదీయవాంఛితములుత్సాహంబులో నిచ్చిసు
స్వాంతంబొప్పఁగనాక్షణంబున సమస్తాదిత్యవర్గంబుతో
నంతర్ధానముజెందెశీతగిరిజాకాన్వితుఁడై క్రమ్మఱన్.

క॥ భద్రాయువనంతటను శ్రీ। రుద్రునిచేవరములందిరుచిరాననుఁడై
భద్రగతిఁబురముఁజేరెను। భద్రేభతురంగముఖ్యబలములు గొలువన్,

వ॥ ఇట్లమ్మహీనాథుండుబ్రహ్మేంద్రాదిదేవతలకంబడయరానిసాంబశివప్రసాదంబువడసి పదివేలసంవత్సరంబులు నిష్కంటకంబుగానిజరాజ్యంబేలుచుదురంగమేధాదిమహాక్రతువులాచరించుచుబరమేశ్వరసమారాధనలొనర్చుచునిజభార్యయగుకీర్తిమాలినయందానునభీష్టభోగంబులననుభవింపుచువంశకరులైనపుత్రులంబడసి పరమాహ్లాదంబున సుఖంబుననుండిరంత,